దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 180 | ది.19-9-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## పవన్ కళ్యాణ్‌పై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు



విజయవాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు. ఎన్డీయే కూటమి నేతల సమావేశంలో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయం కోసం రాజకీయాల్లోకి వచ్చారని చంద్రబాబు తెలిపారు. 2014 పొత్తు సమయంలో పోటీ చేయకుండా అందరి కోసం పవన్ పని చేశారని తెలిపారు. తాను జైల్లో ఉన్న కష్టకాలంలో పొత్తు ప్రకటించారని చంద్రబాబు అన్నారు. పవన్ వల్లే పూర్తి ఏర్పడిందన్నారు.

# అక్టోబర్ లో నూతన ఎక్సైజ్ పాలసీ అమలు

- చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనకు ఆమోదం
- రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీ ఏర్పాటు
- వాలంటీర్లు, సచివాలయాలకు దినపత్రికల కోసం నెలనెలా ఇచ్చే రూ.200/-జీవో రద్దు
- భోగాపురం ఎయిర్ పోర్టుకు "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" గా నామకరణం
- ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్ (స్టెమీ), రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమాలు ప్రారంభం
- రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ సర్వీస్‌మెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు
- 1 నవంబర్, 2024న స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ విడుదల

- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. రెండో ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ సాధారణ పరిపాలనా విభాగం లో ముఖ్యమంత్రి సహాయనిధి కేసులు, సీఎం ఫిర్యాదులు తదితర అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన యంత్రాంగాన్ని పటిష్ఠం చేసేందుకు ముఖ్యమంత్రి కార్యాలయంలో వివిధ కేటగిరీల్లో (58) పోస్టులను తాత్కాలికంగా సృష్టించేందుకు జీవో ఎంఎస్ నెం.78, జీఏ (పోల్.ఏ) విభాగం, తే.25.08.2024 దీలో ఉత్తర్వులు జారీ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదించిందని మంత్రి పార్థ సారథి తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఉత్తమ అభ్యాసనల ను అందిపుచ్చుకుని వ్యవస్థ పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి మంత్రి మండలికి సూచించినట్లు వారు తెలిపారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నెలకు రూ.200 చొప్పున అదనపు ఆర్థిక సాయం అందించేందుకు జీవోఆర్టీ నెం.6, జీవో నంబరు 7, తేదీ.03.04.2023న జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని చేసి ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రాజకీయ లబ్ధికోసం ఎవరికో ఆర్థిక లాభం చేకూరే విధంగా చేసిన ఈ ఉత్తర్వులు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి రూ.102 కోట్లు నష్టం వాటిల్లిందని, దీనిపై కమిటీ వేసి పూర్తి వివరాలను సేకరించవలసినదిగా మంత్రి మండలికి ముఖ్యమంత్రి సూచించారు. విజయనగరం జిల్లాలో నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" గా పేరు మార్చడానికి ఆమోదం తెలిపే తీర్మానం మరియు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి చేసిన ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. 14.8.2024 దీన జరిగిన రాష్ట్ర స్థాయి కేటాయింపు కమిటీ (ఎస్ఎల్ఏసి) సమావేశం సిఫార్సుల ఆధారంగా ఎపిఐఐసి యొక్క కేటాయింపు నిబంధనల ప్రకారం (ప్రతి కేసు పరిధి, 50 ఎకరాల కంటే తక్కువ) సిఫార్సు చేసిన 203 పారిశ్రామిక భూ కేటాయింపులను ఆమోదించడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రతి ఇంట ఒక ఎంఎస్ఎంఈ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ దిశగా పారిశ్రామిక, వాణిజ్య శాఖ పనిచేయాలని ఆయన ఆదేశించారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీం కింద అందే లబ్ధిని రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) లకు అందజేసి వాటిని అభివృద్ధి పథంలో నడపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లతో ప్రాథమిక కార్పస్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందినీ మంత్రి పార్థసారథి తెలిపారు. తద్వారా కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎంఎస్ఎంఈ లకు దాదాపు రూ.5 వేల కోట్ల మేర ఋణ సౌకర్యం కలుగనుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) లకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పరిశ్రమలకు చేయూత అందించడానికి ఈ నిధి ఉపకరిస్తుందన్నారు. ఈ క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీం ద్వారా సుమారు 35,000 కొత్త గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు ప్రయోజనం కలుగనుంది, తద్వారా వ్యవస్థాపకత మరియు సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిసోందన్నారు..మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) భాగస్వామ్యంతో ఇప్పటికే అందిస్తున్న 75-85 శాతం గ్యారంటీకి అదనంగా 10 నుంచి 20 శాతం రుణాలకు అదనపు గ్యారంటీ లభిస్తుందన్నారు. ఇది ఎంఎస్ఈలకు ఇచ్చిన రుణ మొత్తంలో 95% అంటే గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు రుణం తీసుకునే ఎంఎస్ఈలకు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా సమర్థవంతంగా కవర్ చేయడం జరుగుతుందన్నారు.. ఏం.ఎస్.ఈ.ల కోసం ఆంధ్రప్రదేశ్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ రాష్ట్రంలోని సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు సాధికారత కల్పించడానికి ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. అవి అభివృద్ధి చెందడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ సహకారం అవసరమైన క్రెడిట్ గ్యారెంటీ మెకానిజమ్‌ను అందిస్తుంది, పూచీకత్తు అవసరం లేకుండానే సులభంగా రుణాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది మరియు ఆంధ్రప్రదేశ్‌లో మరింత సమగ్రమైన మరియు సహాయక వ్యాపార వాతావరణాన్ని నిర్ధారిస్తుందన్నారు. కడప జిల్లా కొప్పర్తిలోని మెగా ఇండస్ట్రియల్ హబ్ లో గతంలో ఆమోదించిన ప్రదేశానికి బదులుగా అమరావతిలో రెండో ఎంఎస్ ఎంఈ టెక్నాలజీ సెంటర్ (టీసీ) కమ్ టెస్టింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఆర్ డీఏ ద్వారా రాజధాని ప్రాంతంలో 20 ఎకరాల భూమిని అందజేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కమ్యూనిటీ స్థాయిలో సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు మంత్రి మండలి ఆమోదించింది. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు,

- 8లో

# ఎమ్మెల్యేలు, ఎంపీలు విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలి: సీఎం చంద్రబాబు





మంగళగిరి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు.. రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది, కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. "అధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. అయినా ధైర్యంతో ముందుకెళ్తున్నాం. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. కేంద్ర సహాయం వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తికి ఆక్సిజన్ లాంటిది. మూడు పార్టీల సమష్టి కృషితోనే ఇంతటి ఘన విజయం సాధించాం. నా జీవితంలో ఎన్నడూ చూడని విజయమిది. 151 సీట్లు ఉన్నాయని విర్రవీగిన వారు.. 11 సీట్లకే పరిమితమయ్యారు అదే ప్రజాస్వామ్యం" అని చంద్రబాబు అన్నారు.

**తప్పు చేసిన వాడికి శిక్ష పడాల్సిందే..** కొంచెం ఆలస్యం కావొచ్చు కానీ, తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు అన్నారు. తప్పు చేసిన వాడికి శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. అన్నా క్యాంటీన్ రద్దు చేసి జగన్ దుర్మార్గమైన పని చేశారని దుయ్యబట్టారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడే వాలంటీర్ల వ్యవస్థ గడువు ముగిసిందని, రెన్యువల్ చేయలేదని మండిపడ్డారు. వైకాపా హయాంలో తప్పులు చేసిన వాళ్లని వదిలిపెట్టను, విచారణలు జరుగుతున్నాయన్న చంద్రబాబు.. అదే సమయంలో మనం తప్పులు చేయకుండా జాగ్రత్తపడాలని స్పష్టం చేశారు. అక్టోబరు మొదటివారంలో కొత్త మద్యం పాలసీ వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వచ్చే రెండేళ్లలో పోలవరం ఫేజ్-1 పూర్తి చేస్తామన్నారు. పోలవరాన్ని పూర్తి చేసి జాతికి, రైతులకు అందిస్తామన్నారు. అమరావతికి నిధుల కొరత లేదని, ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

- వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్




ఢిల్లీ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

**8 మంది సభ్యులతో కమిటీ..** కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది.

# పిలుపిచ్చిన ప్రభుత్వం...కదిలొస్తున్న దాతలు

- వరద బాధితుల సహాయార్థం సీఎం చంద్రబాబుకు పలువురు చెక్కుల అందజేత





అమరావతి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : వరద బాధితులకు విరాళాలు ఇవ్వడానికి పలువురు దాతలు ముందుకొస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్పందించిన దాతలు, ప్రముఖులు, పారిశ్రామిక, వ్యాపార, విద్యా, వాణిజ్య సంస్థలకు చెందిన వారు బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి విరాళాలు అందించారు. వరద బాధితులకు సాయం అందించడానికి ముందుకొచ్చిన దాతలను సీఎం అభినందించారు. విరాళాలు అందించిన వారిలో... 1. డాక్టర్ వసంతరావు పాలపల్లి, అల్ట్రాటెక్ సిమెంట్స్ రూ.2 కోట్లు 2. విశాఖ ఎంపీ శ్రీభరత్ (గీతం యూనివర్సిటీ) రూ.1 కోటి 3.గోరంట్ల బుచ్చయ్య చౌదరి (వ్యక్తిగత విరాళం రూ.5 లక్షలతో కలిపి) రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ప్రజల తరపున రూ.83లక్షల 44 వేల 624లు 4.రామ్మోహన్ రావు, భాగ్యనగర్ గ్యాస్ ఎండీ రూ.50 లక్షలు 5. మోహిత్ బన్సల్, స్టీల్ ఎక్స్ఛేంజి ఇండియా లిమిటెడ్ రూ.50 లక్షలు 6. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, డాక్టర్ ఎం.పెద్దరత్తయ్యలు నియోజకవర్గప్రజలు రూ.35 లక్షలు 7. ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోయేషన్ డాక్టర్ విజయ్‌కుమార్ రూ.20 లక్షలు 8.ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ హైర్ బసెస్ ఓనర్స్ అసోసియేషన్ రూ.24 లక్షలు 9.గుంటూరుకు చెందిన ఛార్టెర్డ్ అకౌం టెంట్ గడ్డిపాటి సుధాకర్ రూ.20 లక్షలు 10. మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.14లక్షల 50 వేలు 11. వై.రవిబాబు, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, రాజమండ్రి రూ.10 లక్షలు 12. 108 ఎంప్లాయీస్ అసోసియేషన్ రూ.10 లక్షలు 13.ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ రూ.10 లక్షలు 14. రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ & స్పాంజ్ ఐరన్ ప్లాంట్స్ రూ.8 లక్షల 20 వేలు 15. నెయ్యలకుల మత్స్యకారుల సంక్షేమ సంఘం రూ.6 లక్షల 50 వేలు 16. కిన్నెర మాల్యాద్రి, కిన్నెర ఫౌండేషన్ రూ.5 లక్షలు 17. కె.వెంకటరమణారెడ్డి ఎస్ ఏ ఎస్ ఆర్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ రూ..5 లక్షలు 18. శీనివాస్ గార్మెంట్స్ రూ.3 లక్షలు 19. ఓం శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సమితి రూ. 3 లక్షలు20. వక్కా వరప్రసాద్ రూ.1లక్ష 50 వేలు 21. సాయి బాలజీ స్పాంజి ఐరన్ ఇండియా లిమిటెడ్ రూ.1లక్ష11వేల,111 22. ఆచార్య ఎన్.జీ రంగా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ వీ.దామోదర్ నాయుడు రూ.1 లక్ష 23. మైథిలి ఫౌండేషన్ రూ.1 లక్ష 24. వి.శకుంతలమ్మ రూ.1 లక్ష 25. గుడ్లూరు శ్రీధర్ రూ.1 లక్ష 26. జేఆర్ మెటల్ చెన్నై రూ.1 లక్ష 27.ఎస్ ఎల్వీ స్టీల్స్ అండ్ అల్లాయిస్ రూ.1 లక్ష 28.రావూస్ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.1 లక్ష 29.కొండారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.1 లక్ష 30. స్వర్ణలత రూ.50 వేలు

# నెల్లూరు పార్లమెంట్ ఇన్చార్జ్ గా ఆదాల

- సర్వత్ర హర్షం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- జిల్లాలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తామన్న ఆదాల



నెల్లూరు,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారికంగా నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం అనంతరం నియామకాన్ని ప్రకటించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించడం పట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదాల అభిమా నులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు ఎంపీ నియోజకవర్గం ఇన్చార్జ్ గా తనకు బాధ్యతలు అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాన్ని, జిల్లాలో వైసీపీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇక ఇసుక సమస్యలకు శాశ్వత పరిష్కారం

- గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా
- నేడు "ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం" నూతన పోర్టల్ ఆవిష్కరించనున్న సిఎం
- అక్రమ మైనింగ్ కు అడ్డుకట్ట వేస్తూ అందరికీ అందుబాటులో ఇసుక
- రాష్ట్ర మంతటా ఏకీకృత రవాణా చార్జీలు
- సచివాలయాలలో ఇసుక బుకింగ్ పూర్తి చేసుకునే సువర్ణావకాశం
- కీలక భూమిక పోషించనున్న జిల్లా స్థాయి కమిటీలు



అమరావతి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) : ఉచిత ఇసుక విధానం పూర్తి స్థాయిలో గాడిలో పడనుంది. ఇసుక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం (ఎపి శాండ్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు గురువారం ఆవిష్కరించనున్నారు. క్షేత్ర స్థాయిలో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుకను చేర్చాలన్న చంద్రబాబు నాయిడు ఆలోచనలకు అనుగుణంగా గనులు, భూగర్భ శాఖ అందరికీ అందుబాటులో, అనుకూలమైన విధానానికి రూపకల్పన చేసింది. ఫలితంగా ఇకపై ఇసుక ఎగుమతి కోసం బారులు తీరే లారీలు, దిగుమతి కోసం వేచిచూసే వినియోగదారులు కనిపించరు. గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా నూతన పోర్టల్ గురించి వివరిస్తూ ప్రభుత్వం ప్రజలకు పూర్తి ఉచితంగానే ఇసుకను అందిస్తుందని, కేవలం నిర్వహణ, జిఎస్ టి, సీనరేజ్ వంటి చార్జీలను మాత్రమే వసూలు చేస్తారని, దీనిలో ప్రభుత్వానికి ఎటువంటి విక్రయ అదాయం లేదని వివరించారు. పారదర్శకతతో కూడిన విధానం అమలు చేస్తున్నామని, శాండ్ పోర్టల్ ను నిశితంగా పరిశీలిస్తే అన్ని ప్రశ్నలకు సమాధానం లభిస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇసుక బుకింగ్ కోసం ఎక్కడికీ వెళ్లవలసిన అవసరం లేదని, వారి గ్రామ, వార్డు సచివాలయాలలో చేయించుకోవచ్చని వివరించారు. ఉదయం 10.30 నుండి 12 గంటల వరకు కేవలం సచివాలయాల ద్వారా మాత్రమే బుకింగ్ జరుగుతుందని, 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎవరైన, ఎక్కడినుండైనా బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పోర్టల్ కోరిన విధంగా అవసరమైన డాక్యుమెంట్లు పొందుపరచాలన్నారు. అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలు, రవాణా సామర్ధ్యాలను అనుసరించి రోజువారి బుకింగ్ పై నియంత్రణ ఉంటుందని మీనా తెలిపారు. నూతన ఇసుక పోర్టల్ వల్ల వివిధ దశలలో అనుక్షణం నిఘా ఉంటుందని, అధికారుల మొదలు రవాణా దారుల వరకు ఏఒక్కరూ తప్పు చేయలేని విధంగా దీనిని రూపొందించామని తెలిపారు. అయా జిల్లాలకు సంబంధించి కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీలు స్థానిక వ్యవస్థలను నియంత్రిస్తాయని తెలిపారు. పోర్టల్ లో జిల్లాల వారిగా సప్లయ్ పాయింట్ లు, రవాణ చార్జీలు, ఆరోజుకు అందుబాటులో ఉన్న ఇసుక వంటి వివరాలను చూపుతుందన్నారు. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి పోర్టల్ మార్గం చూపుతుందన్నారు. రవాణా కోసం లారీలను ఎంపానల్ చేస్తున్నామని, వాటికి జిపిఎస్ విధానం కూడా అనుసంధానం చేయటం ద్వారా లారీ నిర్దేశిత ప్రాంతానికే చేరుతుందా లేక మరో మార్గంలో వెళుతుందా అన్న సమాచారం కూడా తెలుస్తుందన్నారు. రిజిస్టర్డ్, వెరిఫై చేయబడిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయోగించుకుంటూ, బుకింగ్ సమయంలోనే లారీ ఎప్పుడు లోడింగ్ పాయింట్ కు చేరాలి, ఎప్పటికీ వినియోగదారునికి చేరుతుంది అన్న విషయం కూడా చెప్పటం జరగుతుందన్నారు. రవాణా చార్జీల పరంగా రాష్ట్ర మంతటా ఏకీకృత రవాణా చార్జీలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నైనా కిలోమీటర్ల ప్రాతిపదికన స్థిర చార్జీలు అమలవుతాయన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కునే ఇబ్బందులను టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ఇమెయిల్-ఐడి: dmgapsandcomplaints@yahoo.com., ద్వారా కాని ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాధు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని అన్నారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తామన్నారు. విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేస్తున్నామని కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు. అన్ని రకాల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు. ఇసుక కొరత లేకుండా స్టాక్‌యార్డ్ లలో

- 7లో

# ఆపదలో ఉన్న తోటి మనిషి కి సేవ చేస్తే దేవుడు సంతోషిస్తాడు - ఫా.అనిల్ ఫ్రాన్సిస్

- వరద బాధితుల కు గూంజ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చేయూత
- ఆర్ సి ఎం చర్చ్ లో వరద బాధితుల కు నిత్యవసర సరుకులు పంపిణి





**మైలవరం,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** తోటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు అలాంటి వారికి క్రియాశీలక సేవ చేస్తే దేవుడు సంతోషిస్తాడని మైలవరం ఆర్ సి ఎం విచారణ గురువు రెవ.ఫా.అనిల్ ఫ్రాన్సిస్ అన్నారు. మైలవరం పట్టణంలోని శాంతినగర్ ఆర్ సి ఎం (RCM) విచారణ దేవాలయ ప్రాంగణంలో మైలవరం విచారణ పరిధి లోని 16 సంఘాలలోని వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకు లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్ సి ఎం విచారణ గురువు రెవ.ఫా. అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన బాధి తులకు నిత్యవస ర సరుకులు పంపిణీ చేయడం సంతోషాన్నిచ్చింద న్నారు.బైబిల్ లో "నీ వలె నీ పొరుగువారిని ప్రేమించు, ఆకలి తో ఉన్నవారి కి అన్నం పెట్టు అని ప్రభువైన యేసుక్రీస్తు తెలిపారని అన్నారు. ఈ విధంగా కతోలిక మిషనరీ సంస్థలు విపత్తుల సమయాల్లో వెంటనే స్పందించి ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్ క్యాథలిక్ విజయవాడ బిషప్, సోషల్ సర్వీస్ సెంటర డైరక్టర్ రెవ.ఫా.టి. సునీర్ రాజు,గూంజ్ (GOONJ) ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సోషల్ సర్వీస్ సెంటర్ (గుణదల) డైరక్టర్ తోట సునీల్ రాజు మాట్లాడు తూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలకు నష్టం జరిగినప్పడు కులం,మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా సర్వం కోల్పోయిన వారికి సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా తక్షణ సాయం అందజే స్తుందన్నారు.సంఘాలలోని వరద బాధితులకు నిత్యవసర సరుకులతో కూడిన కిట్లు ను స్పాన్సర్ చేసిన గూంజ్ (GOONJ) ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నుంచి వచ్చిన కోఆర్డినేటర్స్ మాట్లాడు తూ ఈ కిట్లు ఇస్తున్నామంటే దీని వెనుక ఎంతోమంది శ్రమ దాగి ఉందని అన్నారు సరుకులు ఉచితంగా వస్తున్నాయని భావించకుం విలువైనవిగా గుర్తించి వినియోగించుకోవాలని కోరారు.ఈ కిట్లు పొందిన ప్రతిఒక్కరు మీ మీ పరిసరాల్లో స్వచ్ఛంద శ్రమధానం చెయ్యాలని అప్పుడే ఈ సంస్థ ఆశయం నేరువేరు తుందని తెలిపారు.ఒక్కొక్క కిట్టులో 10 కిలోల సన్న బియ్యం, కందిపప్పు 4కిలోలు, శనగలు 3 కిలోలు, ప్రోటీన్ విటమిన్స్ పౌడర్స్ -2, దుప్పటి, దిండు, చేతి సంచులు- 4, తాడు వంటి 10 రకాల సరుకులు 1200 కుటుంబాల వారికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, సంఘ పెద్దలు రెవ.ఫా.తంబి, 16 సంఘాల ప్రజలు,వందలాది మంది క్రైస్తవేతరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

- మెరుగైన ఆవిష్కరణతో అమ్మవారి దర్శనం ఏర్పాట్లు. ● సామాన్య భక్తులకు సంతృప్తికర అమ్మవారి దర్శనమే లక్ష్యం.. ● అధికారుల సమన్వయంతో దసరా ఉత్సవాల విజయవంతానికి కృషి.
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ● పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు.● ఎంఎల్ఏ వై. సుజనా చౌదరి.



**విజయవాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** సామాన్య భక్తులకు సంతృప్తికర అమ్మవారి దర్శనం కల్పించడంతో పాటు ఎటువంటి లోటుపాట్లు కు తావు లేకుండా అధికారులు సమన్వయంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అందుకు తగిన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, శాసనసభ్యులు వై. సుజనా చౌదరి లు సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంద్రకీలాద్రి పై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు. భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సామాన్య భక్తులకు సైతం సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగి పడకుండా ఇప్పటికే దేవస్థానం పటిష్ట చర్యలు తీసుకుందని అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తగా మరింత అప్రమత్తంగా అధికారులు ఉండాల న్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు. దసరా ఉత్సవాలలో ప్రతి రోజు లక్ష మందికి పైగా మూలా నక్షత్రం రోజు రెండు నుండి మూడు లక్షల మంది వరకు భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్‌లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దాతల సహకారంతో త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాల న్నారు. మూలా నక్షత్రం రోజు అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి. సృజన తెలిపారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాధి మంది అమ్మవారి దర్శనానికి తరలివస్తారన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాకు చెందిన పోలీసులతో పాటు ఇతర జిల్లాల నుండి 3,500 మంది సిబ్బంది సేవలను దసరా ఉత్సవాలలో వినియోగించనున్నామన్నారు. ఏర్పాట్ల పరిశీలనకు ప్రతి నిర్ణీత ప్రాంతం, సెక్టార్ (రంగం)కి ఒక ప్రత్యేక అధికారి పరిశీలనలో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. దుర్గా ఘాట్ సమీపంలో గల కమాండ్ కంట్రోల్ ద్వారా దసరా ఉత్సవాల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు వై. సుజనా చౌదరి మాట్లాడుతూ గతం కంటే మరింత మెరుగ్గా దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరి గే అవకాశం ఉందన్నారు. ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేం దుకు భక్తుల సలహాలు సూచనలు పొందేందుకు ప్రత్యేక వెబ్ సైట్‌ను రూపొందించాలని తెలిపారు. వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు విఐపిలు, వివిఐపిలకు ప్రత్యేక ట్కెమ్ స్లాట్‌లను కేటాయించి వారికి ముందుగానే తెలియపరిచి ఆయా సమయాలలోనే అమ్మవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటే సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని ఆయన సూచించారు. భక్తులకు హెూల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసి నిరీక్షణ లేకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆలయ ఈవో కె.ఎస్. రామరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో అమ్మవారు పది అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారన్నారు.

# జన వాణి లో ప్రజా సమస్యలు స్వీకరిస్తున్న ఎంపీ ఉదయ్,ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** జన సేన పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ,కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకున్నారు.తక్షణ పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కళ్ళల్లో ఆనందం కోసం ఆటో డ్రైవర్ గా మారిన ఎమ్మెల్యే



**చంద్రగిరి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** కార్యకర్త కళ్ళల్లో ఆనందం... మోహంలో చిరునవ్వు... చూసేందుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు శ్రీనివాస మంగాపురం నుండి రఘునాథ్ రిసార్ట్స్ వద్దగల తన నివాసం వరకు ఆటోను నడిపి కార్యకర్తలో ఉత్సాహం నింపారు. తిరుపతి రూరల్ మండలం, సాయి నగర్ పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త ప్రకాష్ బతుకుతెరువు కోసం సొంతంగా ఆటోను కొనుక్కున్నాడు. తను ఎంతగానో అభిమానించే పులివర్తి నాని గారికి ఆటోను చూపించాలని ఆశపడ్డాడు. శ్రీనివాస మంగాపురం వద్ద "తాటి బెల్లం కాఫీ సెంటర్" ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు తెలుసుకున్నాడు. ప్రారంభోత్సవం అనంతరం తను ఎంతగానో అభిమానించే నాయకుడి వద్దకు వెళ్లి ఆటోను కొన్నాను అన్నా అంటూ ఆటోను చూపించాడు. ఇతరులపై ఆధారపడకుండా బతుకుతెరువు కోసం కష్టపడి ఆటోను నడపాలనుకున్న ప్రకాష్ ను చూసి ఎమ్మెల్యే అభినందించారు. కార్యకర్త ఆనందం కోసం విలాసవంతమైన ఏసీ కార్ లను పక్కనపెట్టి నాయకులను ఆటోలో వెనుక కూర్చోబెట్టి, ఆటో డ్రైవర్ ప్రకాశ్ ను డ్రైవింగ్ సీటు పక్కన కూర్చోబెట్టుకుని స్వయంగా చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం నుంచి తిరుపతి రూరల్ మండలంలోనీ రఘునాథ రిసార్ట్స్ వద్దగల తన నివాసం వరకు ఆటో నడిపారు. ఆటో డ్రైవర్ ప్రకాష్ కు 500 రూపాయలు బోణి చేసి అభినందించారు.



ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ బోర్డ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి కృష్ణయ్య ను అభినందిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల్లో హైకోర్టు ప్రముఖ న్యాయవాది సి శ్రీనివాస్ బాబా

-విజయవాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :

# మందిని ముంచి పరారైన చీటీ పాటదారుడు 50 లక్షల కు టోపీ పెట్టిన వైనం

- న్యాయం చేయాలంటూ మీడియాని ఆశ్రయించిన బాధితులు



**పెడన,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి గ్రామంలో చీటీ పాట దారుడు జనం నెత్తి మీద టోపీ పెట్టి పరారయ్యాడు. 50 లక్షల కు పైగా సొమ్ము గల్లంతవ్వడంతో బాధితులు లబోదిబో అంటున్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గాని ఫలితం లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో న్యాయం చేయాలంటూ బాధితులు బుధవారం మీడియాని ఆశ్రయించారు.గ్రామానికి చెందిన కాగిత శివకుమార్ చీటీలు వేస్తూ ఉంటాడు. చీటీలు వేయడంతో పాటు నమ్మకంగా జనం నుంచి ఐదు రూపాయల వడ్డీకి కూడా డబ్బులు తీసుకున్నాడు. కాయకష్టం చేసుకునేవారు ఆటోలు నడుపుకునేవారు ఈ ఉచ్చులో పడ్డారు.వేరే చోట పది రూపాయలవడ్డీకి తిప్పుతున్నాను మీకు వచ్చిన ఇబ్బంది ఏమి లేదు అనటంతో అతని మాటలు నమ్మి వడ్డీకి ఆశ పడిన వారంతా సొమ్ములు సమర్పించుకున్నారు. కొంతమంది చీటీలు పాడుకున్నప్పటికీ అసొమ్మును తిరిగి అతనికే వడ్డీకి ఇచ్చారు. తల్లి అనారోగ్యంగా ఉందని చెప్పి కొంత సొమ్ము వసూలు చేశాడు. ఇలా ఆ సొమ్ములు ఈ సొమ్ములు కలిపి మొత్తం 50 లక్షలు పై మాటే అయింది. ఇంకేముంది మనోడు ఎవరికి చెప్పకుండా ఊరు దాటేశాడు. కొన్ని రోజులు రేపిస్తా... మాపిస్తా అంటూ బాధితులకు ఫోన్ టచ్ లో ఉన్నాడు. ఆ తర్వాత అదీ లేదు. ఈలోగా కోర్టు నుంచి నోటీసులు కూడా పంపాడు.దీంతో బాధితులు న్యాయం చేయాలంటూ మీడియాని ఆశ్రయించారు. తాము ఎలా ఎలా మోసపోయిందీ మీడియాకు వివరంగా చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో బాధితులు ఊసా నాగమణి గరికపాటి దుర్గ ఆరేపల్లి కొండ జన్ను సురేష్ పిల్లంగోళ్ళ ఆంజనేయులు పడమట స్వామి బొమ్మసాని నాగు జోగి రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ చంద్రగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా రావుల





**మైలవరం,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** సిపిఎం పార్టీ చంద్రగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా రావుల సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ 4 వ మహాసభ బుధవారం జరిగింది.మొదటిగా స్థానిక పంచాయతీ సెంటర్లో శాఖ కార్యదర్శి రావుల సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలోనూ, నిరుద్యోగ సమస్య పేదరికం పెరిగి పోతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదల కష్టాలను మరిచి పెట్టుబడుదా రులకు కొమ్ముకాసే విధంగా విధానాలు తీసుకొస్తుందని,ఈ విధానాలతో రైతు లు, కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని తెలిపారు.పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. గ్రామ శాఖ మహాసభ లో రావుల సుబ్బారావును గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం గ్రామ సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. హిందూ స్మశాన వాటిక కేటాయించాల ని,గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని,కొత్తచెరువును రిజర్వాయర్ గా మార్చి బుడమేరు వరద నీటిని మలచాలనీ,అర్హులైన వారికి మరుగు దొడ్లు మంజూరు చేయాలనీ, గ్రామంలో క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ,పేదలకు ఇళ్ల స్థలాలు తదితర తీర్మానాలను ఆమోదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల నాయకులు ఆర్ రమేష్ ,సిహెచ్.సుధాకర్, చంద్ర గుడెం శాఖ కమిటీ సభ్యులు భీమడోలు ముత్తయ్య, మందా తిరుపతిరావు, రాజులపాటి నాగేశ్వరరావు, శివయ్య, పజ్జూరు విజయలక్ష్మి, రెడ్డి నరసింహారా వు, మట్టా నాగేశ్వరరావు, పీడే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వొర్లగొందితిప్పలో ఎంపీ బాల సౌరి పుట్టినరోజు వేడుకలు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి జన్మదిన వేడుకలు పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం ఒర్లగొందితిప్ప గ్రామంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి ఒడుగు ప్రభాస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో సర్పంచ్ బస్వాని బంగార్రాజు ఎంపీటీసీ 2 జల్లా మల్లికార్జున రావు, నీటి సంఘం అధ్యక్షులు బొర్ర ఏడుకొండలు, బిజెపి మండల అధ్యక్షులు కొక్కిలిగడ్డ ఏసు రాజు, నీలిపూడి ఉపసర్పంచ్ పుప్పాల పాండురంగారావు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు వివియన్ నరేష్ కొప్పినేటి కాజా వీర మణికంఠ టిడిపి ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన కార్యదర్శిలు పితాని సురేష్ అడ్డాల శేఖర్ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు దాసరి వెంకట శ్రీనివాస్ జిల్లా దానయ్య నడకుదుటి వెంకటరెడ్డి, ఎల్లికట్ల బాలకృష్ణ బొర్రా రాధాకృష్ణ జల్లా లోకేష్ బస్వాని భగవాన్ తెలగంశెట్టి శ్రీను బొలిశెట్టి అయ్యప్ప జల్లా రమేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థులకు సేవా సర్టిఫికెట్లు అందజేత

- అందించిన స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్





**మైలవరం,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మైలవరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు లు విద్యార్దులకు సర్వీసు (సేవా)సర్టిఫికెట్లు బుధవారం అందజేశారు.విద్యతో పాటు గా అన్ని రంగాలలో ముందుంటూ సామాజిక భాద్యతగా సమాజానికి సేవలందిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లోను, ఫీజు రీయంబర్స్, స్కాలర్‌షిప్ లోనూ దోహదపడే సేవా సర్టిఫికెట్స్ ని అందజేసినట్లు కోయ సుధ తెలిపారు. కళాశాలలో మొత్తం 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవా సర్టిఫికెట్స్ అందించామన్నారు. విద్యా ర్థులు చదువు కి మాత్రమే పరిమితం కాకుండా ట్రస్ట్ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, ఇటీవల మట్టి వినాయక ప్రతిమలు పం పిణీ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అందించిన సర్వీసు ను ఆమె కొనియా డారు. ఈ సందర్భంగా సుధ విద్యార్థుల ను అభినందించారు.ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు మాట్లాడుతూ చదువుతో పాటు సామజిక సేవ చేయాలనీ, విద్యా ర్థులకు మరిన్ని సేవాకార్యక్రమాలకు హాజరవ్వాలని కోరారు.మరీ ముఖ్యంగా మన కళాశాల నందు నార్త్ సౌత్ ఫౌండేషన్ వారిచ్చే స్కాలర్షిప్ రెన్యువల్ కొరకు ఇలాంటి ప్రశంసా పత్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.సేవా సర్టిఫికెట్స్ అందించినం దుకు ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ ను ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్ర మంలో నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి పాల్గొ న్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం





**విజయవాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** ఇటీవల సంభవించిన జలప్రళయంతో విజయవాడ నగరంలో ని అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో ఆర్థికం గా నష్టపోయిన వరద బాధితులకు గన్నవరం, విజయవాడ ప్రాంతానికి చెందిన కొంతమంది మిత్రబృందం తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించటానికి ముందుకు వచ్చారు. వీరిలో కోన శ్రీనివాసరావు (గన్నవరం), ఉప్పులూరి రఘుకిరణ్, ఉప్పులూరి శాంతకుమారి (నెల్లూరు), వడ్లమూడి తేజ, సామినేని స్వప్న, ముమ్మనేని సాయిదీపిక్, వడ్లమూడి మాధురి, పల్లాల వెంకట రామిరెడ్డి, కొయ్య ప్రవీణ్‌కుమార్, కొండ రాజేష్, కాలం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాపర్ల నవీన్, విజయవాడకు చెందిన యర్రపోటు సుభాషిణి, బట్టు నిరోష, సగ్గుర్తి కీర్తి, యడవల్లి జయలక్ష్మి తదితరులు తమ వంతుగా ఆర్థిక చేయూతనందించారు. అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు ప్రాంతానికి చెందిన మసరకట్ల మోహన్ దంపతుల కు రూ.9000 లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఏలూరు జిల్లా నూజివీడు మండలం బిబి గూడెం గ్రామానికి చెందిన టి.కేశవులు, కోటేశ్వరమ్మ దంపతులకు రూ.5000 లు , కృష్ణలంక భూషేష్ గుప్తా నగర్‌కు చెందిన బత్తుల వెంకటప్రసాద్‌కు రూ.3000 లు అందజే శారు.అలాగే రూ.2000 విలువైన నిత్యావసర సరుకులు కూడా వారికి పంపిణీచేశారు.ఆయా ప్రాంతాల్లోని బాధితులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు వంటివి అందజేశారు.

## లక్ష 75 వేలకు "లడ్డు" కైవసం చేసుకున్న గౌని శ్రీనివాస్ సాగర్

### వినాయకుడి గళ్ళ పెట్టె ను రు.37వేలకు పాడుకున్న గడ్డమీది రామ్ నారాయణ సాగర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వద్ద కొలువు దిరి ఉన్న గణనాథుని వద్ద మంగళవారం రాత్రి నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకుముందు జరిగిన లడ్డు వేలం పాటలో పలువురు పాల్గొనగా వెంకటేశ్వర్ నగర్ కు చెందిన గౌని శ్రీనివాస్ సాగర్ లడ్డు వేలం పాటలో పాల్గొని 1,75,000 కైవసం చేసుకున్నారు. అలాగే గల్లా పెట్టే వేలం పాటలో పాల్గొన్న గడ్డమీది రామ్ నారాయణ సాగర్ 37 వేల రూపాయలకు గల్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా 35 బ్లాక్ వినాయక భక్త బృందం సభ్యులు లడ్డును గళ్ళను పొందిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శాసనసభ్యులు గాంధీ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు జలమండలి సహకరిస్తుంది

### - జలమండలి ఎండి అశోక్ రెడ్డి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):** జలమండలి ప్రధాన కార్యాలయం లో బుధవారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పరిష్కారించవలసిన పలు సమస్యలపై మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరు గూర్చి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చర్చించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గము లో అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజి సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరు చేయాలనీ ఎమ్మెల్యే గాంధీ కోరారు. పెరుగుతున్న జనవాసలకు అనుగుణంగా కాలనీ వాసుల దాహార్తి ని తీర్చడానికి, మిగిలిపోయిన అసంపూర్తి మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము కొరకు అదనంగా మంచినీటి పైప్ లైన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని,త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,వర్షాల కారణంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. అదేవిధంగా ప్రజావాసరాలును దృష్టిలో పెట్టుకొని అదనపు మంచి నీటిని విడుదల చేయాలని,ప్రజల దాహార్తి తీర్చేవిధంగా,మంచి నీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలనిఎమ్మెల్యే గాంధీ కొరారు. దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పైన పేర్కొన్న సమస్యల పై సానుకూలంగా స్పందించడం జరిగినది. అదేవిధంగా డ్రైనేజి సమస్య పరిష్కారానికై యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేస్తామని, అదనపు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తామని, అదనపు మంచి నీటిని విడుదల చేస్తామని,సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని దశల వారీగా నిధులను సమకూరుస్తానని ఎండీ అశోక్ రెడ్డి తెలియచేసారు దీనికి ఎమ్మెల్యే గాంధీ జలమండలి ఎండీ అశోక్ రెడ్డి కి ప్రత్యేక కృత్ఞతలు తెలియచేయడం జరిగినది.

## జన్నారంలో ఘనంగా వెదురు దినోత్సవం .

**జన్నారం సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** జన్నారం పట్టణంలో బుధవారం రోజున ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండలంలోని మేదర ( మహేంద్ర ) కులస్తులు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళారు అనంతరం మహేంద్ర సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ 18 తేదీన ప్రపంచ వెదురు దినోత్సవంగ నిర్వహించుకుంటున్నారని ప్రపంచంలోనే వెదురును ఉపయోగించే దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉందని అన్నారు మేదరుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహేంద్ర సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

### కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు

**కామారెడ్డి, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం అన్నారు కైలా శ్రీనివాసరావు. శివసేన షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అసహనానికి గురిచేస్తున్నాయి,ఒకరెమో రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడుతారు,ఇంకొకరేమో రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షల బహుమానం ఇస్తామంటారు, ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ఆగ్రహానికి గురికాకముందే బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవలన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు బిజెపిపై నిరసన వ్యక్తం చేస్తూ వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయాలని పిలుపుని ఇస్తున్నాం, రేపటినుండి జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలి. రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదుల మద్దతుతో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసు రావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ పండ్ల రాజు శ్రీ గుడుగుల శ్రీనివాస్ శ్రీ గోనెశ్రీనివాస్ పంపరి లక్ష్మణ్ వలపుశెట్టి భాస్కర్ సర్వర్ కిరణ్ లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంధం రాజు పుట్టినరోజు వేడుకలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.పీ.హెచ్. కాలనీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గోపాల్ నగర్ లోని గంధం రాజు నివాసంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్, మాజీ పార్లమెంటు సభ్యులు సర్వే సత్యనారాయణ, జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో గంధం రాజు కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు నాయకులు కార్యకర్తలు గంధం రాజును శాలువాలతో సత్కరించి పూలబోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొల్లశంకర్, తులసి రెడ్డి, ఎల్ రాజా, హెచ్ ఎన్ మూర్తి,శివ చౌదరి, గంధం పృద్వి, గంధం తదితరులు పాల్గొన్నారు

## తన్వీందర్ సింగ్ అనుచిత వ్యాఖ్యలపై భగ్గు మన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**తొర్రూర్ సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీం దర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన్విధర్ సింగ్ దిష్టిబొమ్మలను స్థానిక గాంధీ సెంటర్లో దగ్ధం చేయడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూరాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఏంటని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయాలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి అనుచిత వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్ ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దశల వారి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగారాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలను దేశ ప్రజలు విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి గుర్తులు గ్రామ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల శంకర్ పార్టీ నాయకులు వెంకటాచారి యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ యూనివర్సిటీ ఉద్యోగి పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి

### నారాయణరావు మరణ వార్తతో యూనివర్సిటీలో విషాద ఛాయలు



**కూకట్ పల్లి, సెప్టెంబరు18(వార్తా ప్రభ):** జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున తన అశోక్ నగర్ లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్ ను పూర్తిచేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్ లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్ గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేకపోతున్నారు. అటూ తన స్వగృహమైన జక్కేపల్లి గ్రామంలోనూ.. యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేర్లింగంపల్లి పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్ లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో 400 గ్రామపంచాయతీలు, 3368 వార్డులు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 08, 2024 ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4లక్షల 40 వేల 997 మంది ఓటర్లుగా ఉన్నారని, అందులో మహిళ ఓటర్లు 2 లక్షల 30 వేల 836, కాగా పురుష ఓటర్లు 2 లక్షల 10 వేల 146 మంది ఉన్నారని వివరించారు. 650 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, మరణించిన, చిరునామా మారిన, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటు హక్కు కలిగి ఉన్న ఫామ్-6, 8 ద్వారా సరి చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పై అభ్యంతరాల ఉంటే ఈనెల 21 వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితా ఈ నెల 26న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, బిజెపి నాయకులు కె. అంజు కుమార్ రెడ్డి, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, టీడీపీ నాయకులు రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హైదర్, బీఎస్పీ నాయకులు జగన్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పరికిపండ్ల స్వదేశ్, తదితరులు పాల్గొన్నారు

వార్తా ప్రభ

హైదరాబాద్

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశ్వసనీయతో పని చేయాలి

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపు

**తొర్రూర్ సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశ్వసనీయతో పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అసెంబ్లీ పార్లమెంటు తరహాలో ఎలాంటి ఉత్సాహాన్ని కనబరిచారో అంతకంటే ఎక్కువ రెట్టింపుతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం విద్య వైద్యం ఉపాధి రంగాల్లో వెనుకబడిపోయి ందని, నిర్లక్ష్యం నీలి నీడల మధ్య పాలకుర్తి నియోజకవర్గం సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోపిడికి గురైందన్నారు, దానిలో భాగంగానే నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి, విజయం చేకూర్చి, బిఆర్ఎస్ దుర్మార్గమైన పాలనకు చరమగీతం పాడారన్నారు. కావున ప్రజలు మనపై నమ్మకం ఉంచి పార్టీని గెలిపించినందున ప్రజల రుణాన్ని తీసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. దానిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో పార్టీ బలుపేతానికి నడుం బిగించి ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అనే విధంగా కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నాయకులు ఎలాంటి అసహనానికి లోను కాకుండా, కంకణ బద్ధులై పని చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో 196 గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల గెలిపించుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్టుగా అందించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల బుజస్కందాలపై ఉందని ఆమె గుర్తు చేశారు. గ్రామాల్లో గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు నిరంతరం పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.

## ఘనంగా బంజారా యూత్ అసోసియేషన్ నిమజ్జన కార్యక్రమం

- 2,60000 వేలకు లడ్డును దక్కించుకున్న కొర్ర జగదీష్ నాయక్



**దుండిగల్ సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు గాగిల్లాపూర్ తండా లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బంజారా యూత్ అసోసియేషన్ వారి గణనాధుడి నిమజ్జన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను 2,60000 లక్షలకు వేలం పాటలో లడ్డును కౌన్సిలర్ శంకర్ నాయక్ తనయుడు జగదీశ్ నాయక్ దక్కించుకొగా, అనంతరం బంజారా యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం సూరారం చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో బంజారా యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు

**కరీంనగర్, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** కరీంనగర్ జిల్లాలోని స్థానిక ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ కొరిక్యాలలో బుధవారం నిర్వహించిన 43వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ సెలక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్, పెద్దపెల్లి, జగిత్యాల, సిరిసిల్ల, మహబూబాబాద్, జోగులాం, గద్వాల్, కొమురం భీం, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల నుండి సుమారు 160 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, ఎస్సార్ ప్రైమ్ స్కూల్ జోనల్ ఇంచార్జ్ తిరుపతి, కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, కాలేజ్ టీం రవీందర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆరీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫాజిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంతోష్, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గురువేందర్, వివిధ జిల్లాల నుండి కోచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మన మదనపల్లె టీచర్.. ఢిల్లీ కొత్త సీఎం!

దేశ రాజధాని ఢిల్లీకి కొత్త సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న ఆతిశీ మార్లేనా సింగ్... ఉన్నత విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఆమె తల్లిదండ్రులిద్దరూ ప్రొఫెసర్లు కావడమే దీనికి నిదర్శనం. పంజాబీ నేపథ్యం ఉన్నప్పటికీ ఆతిశీ పూర్తిగా పుట్టి పెరిగింది ఢిల్లీలోనే కావడం గమనార్హం. ఇప్పుడు ఏకంగా ఆ రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తవానికి ఆతిశీని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేం. ఆమె ప్రోగ్రెసివ్ పర్సన్. అందుకనే నిజమైన ఇండియన్ గా ఆతిశీని చెప్పొచ్చు. ఉత్తర భారతంలో బలమైన ప్రభావం చూపే కులం అనవాళ్లను ఆమె దగ్గరకు రానీయలేదు. ఆతిశీది పంజాబీ నేపథ్యం ఉన్న తోమర్ రాజపుత్రుల వంశం. అయితే, తన పనితీరే తన సమాధానం అనేది ఆమె లక్షణం. అందుకే ఇంటి పేరు వాడుకోరు. ఆతిశీ.. రైతు.. విద్యావేత్త.. ఆతిశీ తల్లిదండ్రులు త్రిప్తా వాహి, విజయ్ కుమార్ సింగ్ లు ఢిల్లీ యూనివర్శిటీలో ప్రొఫెసర్లు. వారిది టీచింగ్ నేపథ్యం కావడంతోనో ఏమో.. ఆతిశీ కూడా బోధనా రంగంలో కొన్నాళ్లు కొనసాగారు. ఆతిశీ కూడా ఉన్నత చదువులు చదివారు. హిస్టరీ డిగ్రీ పూర్తి తర్వాత స్కాలర్ షిప్ తో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లి మాస్టర్స్ డిగ్రీ చదివారు. ప్రఖ్యాత రోడ్స్ స్కాలర్ గా అదే విశ్వవిద్యాలయంలో 'ఎడ్యుకేషనల్ రీసెర్చ్' విభాగంలో రెండోసారి మాస్టర్స్ పట్టా అందుకున్నారు. కాగా, ఆతిశీ చదువుకు పెద్ద పెద్ద కార్పొరేట్ ఉద్యోగాలు వచ్చేవి. కానీ, భర్త ప్రవీణ్ సింగ్ తో కలిసి ఆమె మధ్యప్రదేశ్ లోని మారుమూల గ్రామంలో ఏడేళ్లు సేంద్రియ వ్యవసాయం చేశారు. స్థానిక చిన్నారులకు చదువు పట్ల ఆసక్తి పెంచారు. పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేశారు. అదే సమయంలో ఆప్ ఏర్పడడం.. ఆ పార్టీ నాయకులు కలవడం.. రాజకీయాల్లోకి రావడం జరిగిపోయింది. మన ఏపీలోనూ పనిచేశారు.. ఢిల్లీకి మూడో మహిళా సీఎం కానున్నా ఆతిశీ.. ప్రస్తుతం ఆ రాష్ట్ర ప్రభుత్వంలో 14 శాఖలను చూస్తున్నారు. మధ్యప్రదేశ్ లోనే కాదు.. ఏపీలోనూ ఆమె టీచర్ గా పనిచేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఏపీలోని ప్రఖ్యాత రిషీ వ్యాలీ స్కూల్ పిల్లలకు ఆతిశీ పాఠాలు బోధించారట. ఇది కూడా సరిగ్గా 2013 సమయంలోనే కావడం విశేషం. అంటే.. మధ్యప్రదేశ్ లో పనిచేస్తున్న సమయంలో, రాజకీయాల్లోకి వెళ్లకముందే ఆతిశీ మదనపల్లెలోని రిషీ వ్యాలీ స్కూల్ లో పాఠాలు చెప్పినట్లు తెలుస్తోంది. అది ఎంతకాలం అనేది మాత్రం తెలియరాలేదు. గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేశారా? అనేది కూడా తెలియాల్సి ఉంది. కాగా, బోధన అనుభవం ఉన్న ఆతిశీ మనీశ్ సిసోడియా విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించారు. సిసోడియాకు ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారన్న పేరు రావడం వెనుక ఆతిశీ కూడా ఉన్నారు.

## వంట నూనెలు సలసల!




**అమరావతి సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** వంటనూనెలు సలసల కాగుతున్నాయి. ఆ వేడిలో సామాన్యుడు విలవిలాడుతున్నాడు. శనివారం నుంచి వంటనూనె లీటరు ధర రూ.20ల వరకు పెరిగింది. పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనె, సోయానూనె ధరలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం వంటనూనెలపై దిగుమతి సుంకం పెంచుతున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఆ మరుక్షణమే రిటైల్ వినియోగదారులు లీటరుకు రూ.20 పెంచేశారు. దిగుమతి సుంకానికి అదనంగా 5శాతం స్టాండెడ్ సెస్, 10శాతం అగ్రికల్చర్ సెస్ యాడ్ అవుతుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.115 నుంచి 130 వరకు పెరిగింది. చిల్లర దుకాణాల్లో ఇంకో ఐదు రూపాయలు ఎక్కువగానే అమ్ముతున్నారు. పామాయిల్ ధర రూ.95 %–% 110కు పెరిగింది. వేరుశనగ రూ.145 నుంచి రూ.154 పెరిగింది. దీపారాధన ఆయిల్ రూ.108 నుంచి 121కి పెరి గింది. సన్‌ఫ్లవర్ 15 కేజీల టిన్ రూ.1,750 నుంచి రూ.2వేలకు ఎగబాకింది. పామాయిల్ డబ్బా రూ.1,520 నుంచి 1,720కు పెరిగింది. రైస్‌బ్రాన్ ఆయిల్ రూ.120 %–% 130కి పెరిగింది. ఒక్కసారిగా ధర పెరగడంతో వినియోగదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దిగుమతి సుంకం పెంచడంతో దళారులు రంగంలోకి దిగారు. ఉన్న ఆయిల్‌ను గొడౌన్స్‌లో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇంకా ధరలు పెంచేందుకు పన్నా గాలు పన్నుతున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం నిర్వా కంతో అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యావసర సరు కులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరి గాయి. మరోవైపు తాజాగా వరదల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతిని కూరగాయల రేట్లు పెరిగాయి. దెబ్బ మీద దెబ్బ అన్నట్లుగా వంటనూనెల పై దిగుమతి సుంకం పెంచడంతో సామాన్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. పండగల వేళ భయపెడుతున్న ధరలు పండుగల సమయంలో వంటనూనె ధరలు పెరగడంతో వినియోగదారులు భయపడుతున్నారు. వినాయకచవితి పండు గను మొదలుకుని వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ వరకు చాలా పండుగలున్నాయి. వచ్చే నెలలో దసరా, ఆపై దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నూనెధరలు మరింత పెరుగతాయని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. వంటనూనె ధరలు పెరగడం వల్ల ఇతర ఆహార పదార్థాల ధరల వల్ల పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని తగ్గించి ప్రజలపై భారా లు వేయకుండా చూడాలని, బ్లాక్ మార్కెటింగ్ ద్వారా గొడౌన్ల లో దాచిన వంట నూనెలను బయటకు తీసుకొస్తే రేట్లు పెరు గుదలను నివారించవచ్చని వినియోగదారులు కోరుతున్నారు. వ్యాపారం త గ్గే అవకాశం .. కేంద్రం దిగుమతి సుంకం పెంచడం తో వంటనూనెల ధరలు పెరిగాయి. ఈ విషయం సామాన్యులకు అర్థంకాదు. ధరలు మేమే పెంచినట్టు ఆలోచించి పక్కషాపునకు వెళ్లి కొనుక్కుం టారు. దీంతో వ్యాపారం తగ్గే అవకాశం ఉంది. కొవిడ్ అనం తరం వ్యాపారం సరిగ్గా నడవక మూడేళ్ల నుంచి నష్టాల్లో ఉన్నాం. అటు వినియోగదారునికి, వ్యాపారులకు దరల పెరుగుదల నష్టమే. ధరల పెరుగుదలతో సతమతం ఇప్పటికే అన్ని రకాల ధరలు పెరిగాయి. నిత్యావసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నాం. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ఇప్పటికే బతుకు దెరువు కష్టంగా ఉంది.

## సంగం బ్యారేజ్ వద్ద వైసీపీ నిరసన

### సంగం బ్యారేజ్ కి మేకపాటి గౌతంరెడ్డి పేరు తొలగింపు పై నిరసన చేపట్టిన ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి నాయకులు



**నంగం, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలంలోని సంగం బ్యారేజీ వద్ద దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహం ముందు నియోజకవర్గం లోని మేకపాటి అభిమానులు, వైసీపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ముందుగా దివంగత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును తొలగించడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు



పాల్పడుతుందని విమర్శించారు. బ్యారేజీ నిర్మించడానికి మేకపాటి గౌతంరెడ్డి ఎంతో కృషి చేశారని అందుకే వైసిపి ప్రభుత్వం ఆయన పేరు పెట్టిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం లోనే అధిక నిధులు మంజూరయ్యి బ్యారేజీ పూర్తయిందని పేర్కొన్నారు. సంగం బ్యారేజీకి దివంగత మేకపాటి గౌతం రెడ్డి పేరును తీసినంత మాత్రాన ప్రజలు మర్చిపోరని ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి మేకపాటి గౌతమ్ రెడ్డి అని వైసిపి నాయకులు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును మరల ఏర్పాటు చేసే విధంగా పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు. బ్యారేజీ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డివిజన పరిధిలో పోలీస్ యంత్రాంగం అంతా బ్యారేజీ వద్దకు చేరుకొని గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు జెడ్పీటీసీ లక్ష్మీ ప్రసన్న, అనంతసాగరం ఎంపీపీ సంపూర్ణమ్మ, సంగం వైసీపీ మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, ఏ.ఎస్ పేట వైసీపీ కన్వీనర్ సుబ్బారెడ్డి, ఆత్మకూరు వైసీపీ కన్వీనర్ ఆల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మర్రిపాడు వైసిపి కన్వీనర్ సుబ్బారెడ్డి, చేజర్ల వైసీపీ కన్వీనర్ పార్థసారథి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నాటిన మొక్కే, రేపు పర్యావరణ రక్షణ కవచం

■ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాతావరణం కాలుష్యం నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఈరోజు నాటిన మొక్కే రేపు మనల్ని రక్షణ కవచంగా మారుతుందని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది చేపట్టారు అందులో భాగంగా 46వ డివిజన్లో పాల ఫ్యాక్టరీ దగ్గర నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అమ్మ కోసం మొక్కలను నాటే కార్యక్రమం నిత్యం జరుగుతూ ఉండాలని పర్యావరణ పరిరక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత నాటిన వాళ్ళదేనని, వాటికి నీరు పోస్తూ ఆ మొక్క మహావృక్షమై పర్యావరణాన్ని రక్షించే పర్యావరణ కవచంగా మారాలని అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో తరచుగా మొక్కలను నాటే కార్యక్రమం చేయడం వల్ల విజయవాడ నగర పాలక సంస్థ పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటూ సుస్థిరాభివృద్ధికి అడుగులు ముందేస్తుందని తెలిపారు. అమ్మ కోసం ఒక మొక్కని నాటితే, ఆ మొక్క అమ్మ వలె తిరిగి మనల్ని సంరక్షిస్తుందని, తల్లి ఒక బిడ్డని సంరక్షించుకునే విధంగా, ఆ మొక్క మనల్ని కాలుష్యం నుండి పరిరక్షిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 17, 2024 నుండి అక్టోబర్ 2, 2024 వరకు జరిగే స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షించడమే కాకుండా, విజయవాడ నగరపాలక సంస్థను స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.



## క్రీడల్లో ఉత్తమ ఆటను ప్రదర్శించిన సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు!!!

### 14 బంగారు 10 సిల్వర్, 7 బ్రాంజ్ పతకాలు కైవశం!!!

**మచిలీపట్నం సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి )** మచిలీపట్నం బుధవారం ఐసిఎస్ఈ బోర్డు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో స్పోర్ట్స్ మీట్ హైదరాబాదులో నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో మచిలీపట్నంకు చెందిన సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 28 పథకాల సాధించి తెలుగు రాష్ట్రాలలో రెండవ స్థానం సాధించారు అని



సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాఠశాల యాజమాన్యం తెలిపారు. మొదటిగా పతకంలు సాధించిన విద్యార్థులతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినంద సభలో పలువురు ప్రసంగించి విద్యార్థి విద్యార్థులను అభినందించారు. పతకం సాధించిన విద్యార్థులకు,స్కూల్ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ వల్లి జోజి బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐసిఎస్ఈ బోర్డు నిర్వహించే స్పోర్ట్స్ మీట్ కు సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 11 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్,7 బ్రాంజ్ మెడల్స్ మొత్తం 28 పతకంలు సాధించి మెరుగైన ఫలితాలను పాఠశాలకు అందించారని విద్యార్థులను అభినందించారు. సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ చరిత్రలో ఇది అతి పెద్ద విజయం అని విద్యార్థులను కొనియాడారు. హైదరాబాదులో నిర్వహించిన రీజనల్ స్పోర్ట్స్ మీట్లో విద్యార్థులు సాధించిన విజయం సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ కు గర్వకారణం అని అన్నారు. ఈ విజయానికి ఎన్నో రోజులు శ్రమించి విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన సీనియర్ ఫిజికల్ ట్రైనింగ్ టీచర్ ఉమాకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలానే ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభను ఘనపరిచి ముమ్మందు స్కూల్ క్రీడల్లో విజయాలు సాధించి నేషనల్ కు అర్హత సాధించాలని విద్యార్థులకు సూచించారు సెయింట్ ఫ్రాన్సిస్ ప్రిన్సిపల్ శిబి ఆంటోనీ మాట్లాడుతూ రీజనల్ క్రీడల్లో ఉత్తమ ఆటను ప్రదర్శించి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల శ్రమకు తగిన విజయం సాధించారని, క్రీడల్లో రాణించిన విద్యార్థి ,విద్యార్థులకు కష్టానికి గుర్తింపుగా వచ్చిన విజయమని అన్నారు. సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల విద్య తో పాటు సాంస్కృత కార్యక్రమాలకు, క్రీడలకు పెద్దపీట వేస్తుందని పిల్లలు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించటం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతారని అన్నారు. పాఠశాలలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన ట్రైనింగ్ అందిస్తే విజయం సాధిస్తారని సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు సాధించిన విజయం ఒక ఉదాహరణ అని ప్రిన్సిపల్ అన్నారు. బంగారు పతకాలు సాధించిన 400 రిలే కె.నిషంట్ 12వ తరగతి, గాజుల షణ్మేంద్ర సాయి 12 వ తరగతి, కలగత యశ్వంత్ 12వ తరగతి, సిల్వర్ మెడల్ పేపర్తి వెంకటకృష్ణ వంశీ 12వ తరగతి, మంది మాల అభిరాజ్ 12వ తరగతి, గడదేసి టరంకిల్ 12వ తరగతి, లక్ష్మీ గణపతి వెంకట సాయి 12వ తరగతి, 100 మీటర్ల రిలే మదనపల్లి సాల్మన్ రాజు 12వ తరగతి, ఆకాష్ తోట 12వ తరగతి, సిల్వర్ మెడల్ ధనుష్ రాజ్ 12వ తరగతి, అబ్దుల్ ఖాదర్ 12వ తరగతి, లక్ష్మీ గణపతి సాయి 12వ తరగతి, పేపర్తి వెంకటకృష్ణ వంశీ 10వ తరగతి, 400 మీటర్ల రన్నింగ్ రేస్ బ్రాంజ్ మెడల్ పతకం సాధించిన మాడేపల్లి సాల్మన్ రాజు 12వ తరగతి200 మీటర్ల రన్నింగ్ రేస్ బంగారు పతకం సాధించిన గాజుల షణ్మేంద్ర సాయి 12వ తరగతి, బ్రాంజ్ మెడల్ సాధించిన కలగత యశ్వంత్ 12వ తరగతి 100 మీటర్ల రన్నింగ్ రేస్ లో గోల్డ్ మెడల్ సాధించిన గాజుల షణ్మేంద్ర సాయిఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లిసమ్మ, పిఈటి మాస్టర్ ఉమాకాంత్, అనూష, రాజేష్, కళ్యాణ్, జనరల్ కోఆర్డినేటర్ విజయ్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ 47 వ,డివిజనులో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్లో బుడమేరు ముంపు బాధితులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ ఆసిఫ్, పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. విజయవాడ నగరంలో బుడమేరు ముంపు వరద బాధితులకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, జగన్మోహన్ రెడ్డి కోటి రూపాయల ఆర్థిక సహకారంతో అందజేస్తున్న నిత్యవసర సరుకులను 47వ డివిజన్లో స్థానిక డివిజన్ నాయకులతో కలిసి బుధవారం ఇంటింటికి వెళ్లి నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ నిర్వహించారు. పశ్చిమ ఇన్చార్జ్ షేక్ ఆసిఫ్ మరియు పోతిన వెంకట మహేష్ తో పాటుగాఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు దేరంగుల రమణ, కాళీ కృష్ణ, దుద్దుకూరి శివ, బూదాల శ్రీను, ఇల్లిపిల్ల . విజయలక్ష్మి, దుర్గ, కమలాకర్, వెంకటేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ఘనుడు మాజీ మంత్రి కాకాణి - టీడీపీ నాయకులు



**పొదలకూరు సెప్టెంబర్ 18 (వార్తాప్రభ)** మండలంలోని విరువురు ఇసుక రీచ్ లో 2022 –23 అక్రమ ఇసుక మాజీ మంత్రి కాకాణి కనుసనల్లోనే జరిగిందని, కాకాణే అక్రమ ఇసుక ఘనుడని టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు విమర్శించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబు మాట్లాడుతూ ఒక్క 1.85 మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా మాజీ మంత్రి కాకాణి కనుసన్నల్లో విరువూరు ఇసుక రీచ్ నుంచి తరలించారన్నారు. దీనికి సంబంధించి మైనింగ్ ఏసీబీ అధికారులు అక్రమ ఇసుక తవ్వకాల్లో జరిపిన విచారణలో భాగంగా ప్రభుత్వానికి నివేదించారని ఇందులో విలువ ఇసుక రీతికి సంబంధించి రూ 37 కోట్లు పెనాల్టీ విధించిదన్నారు. రోజు ప్రెస్ మీట్ లు పెట్టి శ్రీరంగనీతులు చెప్పే మాజీ మంత్రి కాకాని దీనికి సమాధానం ఏమి చెప్తారన్నారు. ఒక్క ఏడాదిలోనే లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను బొక్కేసిన మాజీ మంత్రి అతని అనుచరులు 2019 నుంచి ఎంత బొక్కేసి ఉంటారో అని విమర్శించారు. అతని ఇసుక దోపిడీ బయటపడకుండా ఉండే అందుకే సూరాయిపాలెం ఇసుక రీచ్ ప్రారంభం కాకముందే వందల కోట్ల దోపిడీ అంటూ కాకాణి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి బాడీ లాంగ్వేజ్, శరీర ఆకృతిని గురించి కాకాణి నీచంగా తన స్థాయిని దిగదార్చుకునే లాగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో పొదలకూరులో 50 అక్రమ లేఔట్లు వెలిశాయని వాటికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. తాము వాటిపైన దృష్టి పెట్టి నుడా పంచాయతీకి వాటి నుంచి రావలసిన మొత్తాలను చెల్లించేలాగా చర్యలు చేపట్టామన్నారు. అంతేగాని కాకాని గోవర్ధన్ రెడ్డి లాగా సొంత టాక్స్ లు కట్టించుకోలేదన్నారు. కాకానికి గతంలో లాగా డబ్బులు లెక్కపెట్టుకునే అవకాశం లేకపోయేసరికి ఏవేవో మాట్లాడుతున్నారని దియపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు అక్కెం సుధాకర్ రెడ్డి కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి జమీర్ సుధాకర్ నాయుడు ఖాదర్ బాషా అలుపూరు శ్రీనివాసులు కొంగి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఉండాలి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల వరదలతో ఇబ్బందులు పడ్డ బాధిత కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని హిందూహైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీసీ ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో ఇన్నర్‌వీల్ క్లబ్ వరద ప్రభావిత గ్రామమైన అంబాపురం కుటుంబాలకు బియ్యం, చీరలు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాన్ని ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలు లక్షలాది మంది ప్రజలను తీవ్రంగా అతలాకుతలం చేసిందన్నారు. ఆయా కుటుంబాలు చాలా వస్తువులను పోగొట్టుకొని తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే చాలా మంది ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారని చెప్పారు. అటువంటి కుటుంబాలకు అవకాశమున్న ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. కేబీఎన్ కశాశాల ఇన్నర్‌వీల్ క్లబ్ సౌజన్యంతో అంబాపురంలోని కొన్ని కుటుంబాలకు బియ్యం, చీరలను పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ, ఇన్నర్‌వీల్ క్లబ్ బ్యాధ్యురాలు కరమ్‌కౌర్, క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

**అనంతపురం సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం మున్సిపల్ కార్యాలయం ఎదుటప ఏఐటీయూసీ నాయకులు ధర్నా చేసారు. మున్సిపల్ స్కూల్ స్వీపర్లు, వాచ్ మెన్ లకు పెండింగ్లో ఉన్న 5 నెలలు జీతాలు ఇవ్వాలన్నారు. 4వేల రూపాయలు ఉన్న జీతాన్ని 8వేలకు పెంచాల డిమాండ్ చేసారు. నేరుగా హెచ్ఎం అకౌంట్ లో కాకుండా పనిచేసే కార్మికుల ఖాతాల్లో జీతం జమ చేయాలన్నారు. జీతాలు పెంచకుండా అలసత్వం వహిస్తున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జి. చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ ధర్నాలు



**నందిగామ సెప్టెంబర్ 18 (వార్త ప్రభ):** –కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ధర్నా చేయుటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ విమర్శించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశానికి క్షమాపణ చెప్పాలని శర్మ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విదేశాలకు వెళ్లి విదేశాలలో దేశ పరువు తీయటం, దేశం మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దాని గురించి మాట్లాడిన బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పాలని చెప్పేసి ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేయటం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఏం చేయాలో తోచక ఒక పక్కన కుంగిపోతు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం దేశాన్ని విదేశాలలో బదనాం చేయటానికి కూడా వెనకాడట్లేదని శర్మ హేళన చేశారు. కుర్చీ కోసం అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలు ద్రోహాలు ఈనాటివి కాదని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ శైలిని ఆయన తీవ్రంగా ఖండించారు.

# వరద బాధితులకు కాకతీయ విద్యాసంస్థల 3లక్షల విరాళం

**నందిగామ సెప్టెంబర్ 18 (వార్త ప్రభ):** – కాకతీయ – అపోలో విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు,యాజమాన్యం వారు కలిసి వరద బాధితుల సహాయం నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి 3,00,000/- చెక్కును బుధవారం పంపారు. ఈ చెక్కును ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలతో కలిసి ముఖ్యమంత్రికి అందించడం జరుగుతుందని కాకతీయ అపోలో విద్యాసంస్థల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్ తెలిపారు. వరదల సమయంలో కాకతీయ అపోలో విద్యా సంస్థల వారందరు కలిసి విజయవాడ సింగ్ నగర్ లో ఇంటింటికి వెళ్లి సుమారు 1,50,000/- రూపాయల నిత్యావసర వస్తువులను బాధితులకు నేరుగా అందించిన విషయం పాఠకులకు తెలిసినదే. ఈ సందర్భంగా విద్యా సంస్థల ఛైర్మన్ కాపా. రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ విరాళాల సేకరణకు సహకరించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

# టీటీడీ ఛైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలి

## - బుసగాని లక్ష్మయ్య యాదవ్



**తిరుపతి సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోని అతి పెద్ద ధార్మిక సంస్థ అయిన శ్రీవారి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ పదవిని యాదవులకే కేటాయించాలని అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తొలి దర్శనం చేసుకున్న శరభ అనే యాదవ భక్తుని విగ్రహాన్ని అలిపిరి వద్ద ప్రతిష్టాపన జరగాలని ఇటీవల గుంటూరులో జరిగిన అఖిల భారత యాదవ మహా సంఘం సభలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు తీవ్ర అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులు నేటికీ సామాజిక , ఆర్థిక , రాజకీయ పరంగా అనగదొక్కబడుతున్నారన్నారు. వీరందరినీ చైతన్యవంతులుగా చేసేందుకు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు, మహాసభలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్య , వైద్య పరంగా యాదవులకోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కి చెందిన యాదవులకు కొన్ని రాష్ట్ర , జిల్లాస్థాయి కీలక పదవులను ఇచ్చినట్లు వారు తెలిపారు. కీలక పదవులు పొందిన వారిలో రవి యాదవ్ , గాలం వెంకటేష్ యాదవ్ , మణికంఠ యాదవ్, మేకల రవి యాదవ్ , సురేష్ యాదవ్ , గొల్లపల్లి వెంకట కృష్ణయ్య యాదవులు ఉన్నారని తెలిపారు.

# పిసి రాయల్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** కస్తూరిబా గాంధీ కేంద్ర కార్యాలయం నందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పి సి రాయల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోడీకి బర్త్డే విషెస్ తెలియజేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి సి రాయల్ బృందంతోపాటు బిజెపి నేతలు బండి మధుసూదన్ రెడ్డి , భాను ప్రకాష్ రెడ్డి , అజయ్ కుమార్ , ఉదయగిరి కృష్ణమూర్తి , సుబ్రమణ్యం రెడ్డి , పెనుబాల చంద్రశేఖర్ , ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఈదరలో స్వచ్ఛత హి సేవ

**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 18 ( వార్తా ప్రభ)** మండల పరిధిలోని ఈదర గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి దొండ పాటి అనిత నేతృత్వంలో నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, గ్రామంలో పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని, బీజేపీ నాయకులు తిరుమల శెట్టి సత్యనారాయణ, సుంకర శ్రీను, జనసేన నాయకులు పొన్నూరు రాము, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది,ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.




# పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం పదిలం.

- 100మంది మహిళలకు ఉచిత రక్త పరీక్షలు
- మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని కాపాడుకొవచ్చు..
- పోషకవిలువల కిట్ల పంపిణీ
- పౌష్టిక ఆహారం ప్రాధాన్యత అందరు గుర్తించాలి.
- ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి





**గాజువాక(విశాఖపట్నం),సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** పోషక విలువల గొప్పతనం ప్రతి ఒక్కరు గుర్తించాలని,పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి ఉద్యమంలా మొక్కలు నాటేందుకు స్వంచ్ఛంధంగా ముందుకు రావాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పిలుపు మేర న్యూట్రిషన్ మంత్ సందర్భంగా వి ఎస్ ఇ జెడ్ లో ఫార్మా లిమిటెడ్, హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల సంయుక్త అద్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పిలుపుమేర పోషణ మాఘ్ 2024 సందర్భంగా సంస్థ ప్రతినిధి ఆళ్ళ లీలారాణి చేతులమీదుగా వి ఎస్ ఇ జెడ్ పరిపాలన కార్యాలయ సముదాయ ప్రాంగణంలో పోషక అవగాహన సదస్సు మరియు జె డి సి రోషిని చే ఏక్ పేడ్ మాకి నామ్ పే లో భాగంగా మొక్కను నటించే కార్యక్రమం జరిగింది. అనంతరం 100 మందికి పైగా మహిళలకు ఉచిత రక్త పరీక్షలను వెల్నెస్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ లీలారాణి మాట్లాడుతూ మహిళలు నిరంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,రోగనిరోధక శక్తిని పెంచుకునే ఆహారాన్ని తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే చిన్నారులు,పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మనిషి జీవన విధానంలో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతలు మనపై ఉన్నాయని,అందరు ఎవరికి చేతనైన విధంగా గ్రామల్లో,పట్టణాల్లో ,ఇళ్ళలో మొక్కలు నాటేందుకు కృషి చేయాలని లీలారాణి కోరారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ఉద్యోగులు, హెూబుల్ బెలోస్ సంస్థ ఉద్యోగులు, ఎస్ఇజెడ్ పారిశ్యుద్ధ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** – కొండపల్లిలో సుప్రసిద్ధ దేవాలయం శ్రీ సిద్ధి వినాయకుని గుడిలో గణపతి నవరాత్రుల సందర్భంగా బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా



సుమారు 6 వేల మందికి కుల మతాలకు అతీతంగా భక్తులు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని సిద్ధి వినాయకుని ఆశీస్సులు పొందారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నేతి సంధ్యారాణి ఆలయ కమిటీ ఛైర్మన్ గుడిపూడి హరికృష్ణ గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రముఖులను పూలమాల మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించి, నవరాత్రులు పూర్తయిన తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా నిత్యం అన్నదానం చేస్తున్న అన్నదాత అల్తాఫ్ బాబా మరియు జనసేన అధికార ప్రతినిధి అక్కల గాంధీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు రాము, మానస రమణ, సుబ్రహ్మణ్యం, గౌరా శీను, హైదర్, బాలాజీ, కోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రాస పద గేయాలు” పుస్తక పరిచయ సభ



**కర్నూలు, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** కర్నూలు జిల్లా,పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన “ప్రాస పద గేయాలు” పుస్తక పరిచయ సభ గాంధీ వనం,నరసరావుపేటలో అశ్లీలత ప్రతిఘటన వేదిక అధ్యక్షులు ఈదర గోపిచంద్, సభాధ్యకులు,శ్రీనాథ సాహితీ పరిషత్ వ్యవస్థాపకులు స్వర్ణ చిన వెంకటరామిరెడ్డి, సామాజిక కార్యకర్త కోడెల శ్రీనివాసరావు,స్కౌట్ మాస్టర్ పమ్మి వెంకట రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు, స్కౌట్ మాస్టర్ మామిళ్ల కృష్ణయ్య మరియు విచ్చేసిన ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది.. పిమ్మట కృతి కర్త గద్వాల సోమన్నను అనతి కాల వ్యవధి లో అర్థ శతాధిక పుస్తకాలు ప్రచురించినందుకు గాను, బాలసాహిత్యంలో వారి విశేష కృషికి గాను సత్కరించారు. గాంధీ వనం వ్యవస్థాపకులు ఈదర గోపిచంద్ గారు మాట్లాడుతూ మాతృభాష తెలుగుపరిరక్షణ తో బాటు గాంధీ సిద్ధాంతాలను ఆకళింపు చేసుకోవాలన్నారు. బహు గ్రంథ కర్త గద్వాల సోమన్న మాట్లాడుతూ ప్రాస గేయాలకు అందమని,పదజాలాభివృద్ధికి దోహదపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాయి పూలే ఎ. పి.బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు ఆరిఫా గాయూ మరియు విద్యార్థులు దాదాపు 70 మంది పాల్గొన్నారు. పుస్తక రచయిత,బాలసాహిత్యరత్న గద్వాల సోమన్నను అందరూ అభినందించారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ బాల కార్మిక వ్యవస్థని రూపుమాపాలి..

## - అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గాయత్రి



**గుడివాడ : సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం బుధవారం స్థానిక నారాయణ కాలేజీ నందు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ గుడివాడ వారి ఆధ్వర్యంలో నాయ విజ్ఞాన సదస్సును అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి పి గాయత్రి గారు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎవరు కూడా తమ జూనియర్స్ ను ర్యాగింగ్ చేయకూడదని, దానికి చట్టంలో కఠిన శిక్షలు ఉన్నాయని హెచ్చరించారు. అలాగే వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో చిన్నపిల్లలు ఎవరైనా మన ఇళ్లల్లో కానీ వ్యాపార సంస్థల్లో కాని పని చేస్తుంటే వారిని ఆ పనుల నుండి తొలగించి.. స్కూల్స్ కి పంపాలని హితవు పలికారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజం లోని ప్రతి ఒక్కరూ బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపాలని న్యాయమూర్తి గాయత్రి గారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ బాబు, పానల్ లాయర్ రఫీ, ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్, ఏఎస్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులను ఆదుకున్న కేబీఎన్ కాలేజీ పూర్వ విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** – వర్షాలు వరదల బీభత్సంతో సకలం కోల్పోయి తల్లడిల్లుతున్న మూలపాడు లోని వీరాంజనేయ కాలనీ బాధితులకు విజయవాడ కేబీఎన్ కాలేజీ పూర్వ విద్యార్థులు నిత్యవసర సరుకులు వంటసామాగ్రి దుప్పట్లు టవల్లు పంపిణీ చేసి ఆదుకున్నారు. తమ సన్నిహితుల ద్వారా ఈ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉన్నదన్న విషయాన్ని తెలుసుకొని ఈ ప్రాంతాన్ని ఎంచుకున్న కేబీఎన్ కాలేజ్ పూర్వ విద్యార్థులు బుధవారం మధ్యాహ్నం 116 బాధిత కుటుంబాలకు 116 కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ తాడిపర్తి మధు సెక్రటరీ కరంశెట్టి రాధా వి సుబ్బారావు ఫ్లడ్ రిలీఫ్ కమిటీ మెంబర్స్ లీలామోహన్ గౌరీ శంకర్ బోస్ రామకృష్ణ ఏ వెంకటరత్నం ఓం ప్రకాష్ రామానుజ రావు మహేంద్ర శ్రీనివాస్ గోపి స్థానిక సేవా కార్యకర్త మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వేగుచుక్క ఏచూరి..!

## తిరుపతిలో సీతారాం సంస్మరణ సభలో వక్తలు






**తిరుపతి :సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో లౌకిక వాదాన్ని బలపరిచేందుకు, దేశ అభివృద్ధి కోసం ఉద్యమాలు నడిపి, యువతను పోరాటాల వైపు నడిపించిన వ్యక్తి, దేశ రాజకీయాల్లో వేగుచుక్క ఏచూరి అని వక్తలు ఉద్ఘాటించారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తిరపతి మాజీ ఎమ్మెల్యే, టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, స్విమ్స్ మాజీ డైరెక్టర్ జి సుబ్రమణ్యం, సిపిఎం, సిపిఐ, ఆర్పిఐ నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయాలలో విలువల కలిగిన నెంబర్ వన్ వ్యక్తి ఏచూరి, నైతిక విలువలు కోసం పాటుపడిన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఆయన దిక్సూచి అన్నారు. మేదో శక్తితో కూడిన రాజకీయ నాయకుల్లో ఆయన ఒకరని అని కొనియాడారు. ప్రపంచ కమ్యూనిస్టు నాయకులను ప్రభావితం చేసిన వ్యక్తి అని, సంకీర్ణ రాజకీయాలను నడిపేందుకు అందర్నీ ఏకతాటిపైకి నిలిపిన వ్యక్తి సీతారాం ఏచూరి అని తెలిపారు. విద్యార్థి దశ నుంచి ఆయనని ఎరుగుదునని, 1985 నుంచి ప్రత్యక్షంగా ఆయనతోపాటు జాతీయ రాజకీయాల్లో నడిచానని గుర్తు చేశారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు శ్రేణులు నిరాశ చెందకుండా ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం చేసిన వ్యక్తి ఏచూరి అని తెలిపారు. పుస్తకాన్ని చదవటం కాదు అందులోని విషయపరిజ్ఞానాన్ని అవగాహన చేసుకున్న ఆచరించడం ముఖ్యమని పేర్కొన్నారు. పుస్తక పటణంలో కమ్యూనిస్టులు అందవేసిన చేయని, ప్రస్తుత పార్లమెంటు సభ్యులలో 90 శాతం పైగా కనీసం నాలుగు పుస్తకాలు చదివిన ఘనత లేదని తెలిపారు. అభ్యుదయ ఉద్యమాలు బలోపేతం కావాలని, అందుకు సీతారాం ఏచూరి ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక సిద్ధాంతాన్ని నమ్మి, దేశ రాజకీయాలలో దాని చుట్టూ తిరిగేలా, ఆ సిద్ధాంతాన్ని అందరికీ దగ్గరయ్యేలా చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉన్న వారందరినీ ఏకతాటిపై తేవడంలో ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు కూడా ఆయనకు నివాళి అర్పించాల్సిన పరిస్థితి వచ్చిందంటే, ఆయన దేశ రాజకీయాల్లో ఏ మాత్రం ప్రభావం చూపించాడో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర కోశాధికారి కేవీ చౌదరి, సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ, తిరుపతి బాల్యోత్సవం ఛైర్మన్ టెంకాయల దామోదరం, సిపిఎం, సిపిఐ నాయకులు టి.సుబ్రమణ్యం, డి.జనార్ధన్ కార్యకర్తలు, వామపక్ష నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

# సమాజంలో గుప్పవారిగా ఎదిగిన వారు పేదరికం నుండి వచ్చిన వారే



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )**సమాజంలో గొప్ప వారిగా గుర్తింపు పొందిన చాలామంది పేదరికం నుండి ఉన్నత స్థాయికి చేరుకున్నారని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాగూర్ వ్యాఖ్యానించారు .బెంగళూరులోని రాష్ట్ర ప్రభుత్వం కుమార కృప స్టేట్ గెస్ట్ హౌస్ లో బుధవారం సాయంత్రం బీసీ వర్గీయుల గెట్ టుగెదర్ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య రాసిన తొలి వైద్యులు పుస్తకం హిందీ అనువాదం "ప్రథమ చికిత్సక్ " అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు . లాల్ బహుదూర్ శాస్త్రి కర్పూర ఠాగూర్ వంటి వారే కాకుండా ప్రస్తుత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి మురము కూడా పేదరికం నుండి ఉన్నత స్థాయి చేరుకున్న వారిని చెప్పారు . వెనుకబడినతనాన్ని అధిగమించటానికి చదువు ఒకటే మార్గం అని ఆయన అన్నారు . వెనుకబడిన తరగతులు వారు సమైక్యంగా అభివృద్ధి , అభివృద్ధి చెందినవారు వెనుకబడిన వారికి చేయూతనివ్వాలని ఆయన అన్నారు. బెంగళూరు సవిత సమాజానికి చెందిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య తో పాటు సవిత సమాజానికి చెందిన రాజన్ , రమణ , ఆంధ్రప్రదేశ్ కి చెందిన బీసీ నేతలు మల్కాపురం కనకారావు , తుళ్లూరు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# రెండోవ విడత దళిత బంధు నిధులను లబ్ధిదారుల ఖాతాల లో జమ అయ్యేలా మంత్రి సీతక్క చొరవ చూపాలి

**ములుగు,సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు మంగళవారం రోజున డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెండో విడత దళిత బంధు ను మంజూరు నిధులు 847 మంది లబ్ధిదారులకు సుమారు 15 కోట్ల 54 లక్షల 32 వేల ఆరు వందల ఇరవై విలువైన మంజూరు పత్రాలను అందజేశారని ఎస్సీ ఎస్టీ అట్రాసిడ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు.రాజమల్ల సుకుమార్ తెలిపారు. ములుగు నియోజర్గంలో రెండో విడతలో దళిత బంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు గత ప్రభుత్వం 26 కోట్ల 49 లక్షలు నిధులు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగిందని కానీ ఎన్నికల కోడ్ రావడం కారణంగా అట్టి నిధుల పంపిణీ జరగడంలో జాప్యం జరిగిందని ఎన్నికల కోడ్ కారణంగా నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయలేదని మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిసీతక్క లబ్ధిదారుల బాధలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ ఖాతాలో ఉన్న నిధులను లబ్ధిదారుల ఖాతాల లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు

# సెప్టెంబర్ 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ పూరష్కరించుకొని పోలీస్ వారితో సమ్మన్వయ సమావేశం

**గజ్వేల్ సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 28 తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల సేవాధికార సంస్థ ఛైర్మన్ సౌమ్య, ఆడిషనల్ సివిల్ జెడ్జ్ బి.ప్రయాంక పేర్కొన్నారు పోలీస్ వారితో సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్తానం సుప్రీం కోర్టు పిలుపుమేరకు జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర మరియు సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగము సంబందిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికీ న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారుఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రసిక్యూటర్ శంకర్ పోలీస్ సిబంది మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి కోర్ట్ సిబంది తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత ప్రాముఖ్యం



పాటించాలి పరిశుభ్రత
నెరవేర్చాలి మన బాధ్యత
దైనందిన జీవితాల్లో
ముందుండాలి అది ధన్యత
అశుభ్రతతో అనారోగ్యము
అంతరించును ఆనందము
పరిసరాలు పరిశుభ్రంగా
ఉంటే కదా! ఆరోగ్యము
మురికి నీరును తొలగించాలి
దోమలను తరిమికొట్టాలి
ప్రాణాంతక వ్యాధుల నుంచి
తక్షణమే బయట పడాలి
పరిశుభ్రత దేవునికిష్టము
లేదంటే అపార నష్టము
చెత్తాచెదారం ఉంటే
ముందు తరాలకు కష్టము
వ్యక్తిగత పరిశుభ్రత మేలు
అందరి క్షేమము తలిస్తే చాలు
ఎక్కడో లేదు భగవంతుడు
పరిశుభ్రతలో ఉండి చూడు

**-గద్వాల సోమన్న**
9966414580

# పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందిస్తాం

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు,సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ను పారదర్శకంగా రూపొందించాడానికి అన్ని చర్యలు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. పేర్కొన్నారుబుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు అడిషనల్ కలెక్టర్ ఇంచార్జీ సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందిస్తామని అన్నారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసయిదా ప్రచురించడం జరిగింది అని అన్నారు.వ జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని అన్నారు. 19 తేదీన మండల స్థాయిలో ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో రాజకీయ రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించడం జరుగుతుంది అని అన్నారు.కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను తో పాటు మ్యాపింగ్ ప్రక్రియ ను నూరు శాతం పూర్తి చేయాలి అని అధికారులను ఆదేశించారు. ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, పిర్యాదులను సత్వరమే పరిస్కారం చూపాలి అని అన్నారు. జిల్లాలో 9 మండలాల పరిధిలో 174 గ్రామ పంచాయతిల పరిధిలో 1556 వార్డులున్నట్లు తెలిపారు.

# ఆకస్మిక వరదలు ప్రజా జీవితాలను అస్తవ్యస్తం చేశాయి

■ వరద ప్రభావిత ప్రాంత ఎస్టీల జీవనోపాధిని దెబ్బతీశాయి. ■ ముంపుతో సంభవించిన కష్టనష్టాలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక. ■ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిన ప్రభుత్వానికి కమిషన్ తరపున ధన్యవాదాలు. ■ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా. డీవీజీ శంకరరావు



**విజయవాడ, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి )**ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయని... ఎస్టీల జీవనోపాధిని బాగా దెబ్బతీశాయని, వాస్తవ స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా. డీవీజీ శంకర రావు తెలిపారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా. డీవీజీ శంకరరావు బుధవారం ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్‌తో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని న్యూ రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీ, జక్కంపూడి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరదల కారణంగా ఆదివాసీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వరద ప్రభావం తెచ్చిపెట్టిన కష్టాల నుంచి బాధితులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందిన సహాయసహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధిలో వెనకున్న ఆదివాసీలకు వరద మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టిందని.. వరద ప్రభావంవల్ల ఎస్టీలకు జరిగిన కష్టనష్టాలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు వివరించారు. పూసలు అమ్ముకొంటూ, ఆటోలు నడుపుకుంటూ, చాలా చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఎస్టీలు జీవిస్తున్నారని.. వరదల వల్ల వారి జీవనోపాధికి చాలా ఇబ్బంది కలిగిందన్నారు. ముడిసరుకు నీటిపాలై ఆర్థిక సమస్యలు తలెత్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకునేందుకు కృషిచేస్తున్నాయని.. బాధితులకు జరిగిన నష్టాన్ని ఎన్యూమరేషన్ చేసి, ప్యాకేజీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్టీ కమిషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ పథకాలన్నీ అందేలా కృషి:**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ఎస్టీలతో మాట్లాడటం జరిగిందని, ఆధార్, రేషన్ కార్డులు, పెన్షన్ వంటివి లేవని కొందరు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తెచ్చారని.. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా, ప్రజా క్షేమానికి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అందేలా కృషిచేయనున్నట్లు తెలిపారు. ఎస్టీలు సమాజంలో మిగిలిన వారితో సమానంగా ఎదిగేందుకు కమిషన్ కృషిచేస్తున్నట్లు డా. డీవీజీ శంకరరావు పేర్కొన్నారు.వాంబే కాలనీలో సందర్శించిన సమయంలో ఎస్టీలు కమిషన్ ఛైర్మన్‌తో మాట్లాడుతూ తాము చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ బతుకుతున్నామని.. వరద సమయంలో ప్రభుత్వం సహాయసహకారాలు అందించిందని, హెలికాప్టర్లను సైతం మాదగ్గరికి పంచి ఆహారాన్ని అందించారని తెలిపారు. రేషన్ కూడా ఇచ్చారని వివరించారు.పర్యటనలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ కార్యదర్శి కె.రామశేషు, ఏవో ఎం.విజయ్ కుమార్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) ప్రెసిడెంట్ మానుపాటి నవీన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ కె.రామచంద్రయ్య, ఎస్టీ సంక్షేమ సంఘం నేత ఉదయ్ కుమార్, విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్ శిరీషా దేవి, రూరల్ తహశీల్దార్ బి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# కోడూరులో ఘనంగా ఎంపీ బాలశౌరి జన్మదిన వేడుకలు



**కోడూరు,సెప్టెంబర్18( వార్తా ప్రభ) :** కోడూరు మండల కూటమి నేతల ఆధ్వర్యంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టి భారీ బాణాసంచ కాల్చారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ అభివృద్ధి అంటే గుర్తుకొచ్చేది బాలశౌరి పేరు అని ఆక్వా సాగువలన రైతులు నష్టపోయి చెరువులు కూడా పూడ్చుకోలేని పరిస్థితుల్లో సొంతంగా ప్రొక్లైన్ జెసిబిలు ఏర్పాటు చేసి దివి సీమ రైతులకు ఎనలేని సహాయం అందించారు పాలశౌరికి అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలంటే ఎనలేని అభిమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖరరావు, పిల్లి మల్లికార్జునరావు, మేడా శివాజీ, గుడిసేవ సూర్యనారాయణ, అద్దంకి పాండురంగారావు, బడే పవన్నారాయణ, బొలిశెట్టి విట్టల్ రావు, వేములపల్లి రాజేష్, కనకమెడల రాంబ్రహ్మం పూతబోయిన శ్రీనివాసరావు, ఉప్పాల పోతురాజు, వేములపల్లి శ్రీకృష్ణ, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రరావు, బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, తుంగల రాజేష్, బడే కృష్ణ, గుడివాక జనార్ధన్, అద్దంకి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొర్రా మృతి

## – కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కు పితృ వియోగం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొర్రా వెంకటేశ్వరరావు (84) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన



కొద్ది రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికి చేరుకున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించి తెల్లవారుజామున మృతి చెందారు. గత 50 సంవత్సరాలకు పైగా ఆయన కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా, ఇన్ చార్జి ఎంపీపీగా, కో – ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా, జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. ఆ సమయంలో మండల అభివృద్ధికి కృషి చేశారు. వెంకటేశ్వరరావుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జ్యేష్ఠ కుమారుడు బొర్రా కిరణ్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన మరణ సమాచారం తెలిసిన వెంటనే పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**నిజాయతీ, నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం: వై.ఎస్.షర్మిల** కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయతీ, నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని ఏపీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు మరణ వార్త తెలుసుకున్న షర్మిల కొండపల్లి లోని ఆయన స్వగృహానికి విచ్చేసి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బొర్రా కిరణ్ కు ధైర్యం చెప్పారు.

**పలువురు ప్రముఖుల నివాళులు** బొర్రా వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, గన్నె వెంకట నారాయణ ప్రసాద్ (అన్న), కాంగ్రెస్ పార్టీ నాయకులు లాం తాంతియా కుమారి, పోతురాజు ఏసుదాసు, నరహరిశెట్టి నరసింహారావు, ధనేకుల మురళీ మోహన్, రాజీవ్ రతన్, జనసేన పార్టీ నేత అక్కల గాంధీ, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు పులి తేరేజమ్మ, కోమటి జగన్మోహన రావు, ఇబ్రహీంపట్నం పీఏసీఎస్ అధ్యక్షుడు మునగాల సాంబశివా రెడ్డి, సీపీఎం, సీపీఐ నాయకులు ఉన్నారు.

# "ఒకే దేశం - ఓకే ఎన్నిక" చరిత్ర ఇలా...

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ఇక్కడ ఎన్నికల నిర్వహణ కూడా ఎప్పుడూ ప్రత్యేకమే. సాధారణంగా భారత్‌లో కేంద్రానికి, రాష్ట్ర అసెంబ్లీలకు విడివిడిగా ఎన్నికలు జరుగుతుంటాయి. పార్లమెంట్‌కు, రాష్ట్రాల అసెంబ్లీలకూ ప్రతి ఐదేళ్లకు ఓ సారి ఎలక్షన్లు జరుగుతాయి. అయితే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో జరగవు. శాసనసభ గడువు ముగిసే ఏడాది మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఏటా ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈ కారణంతో అభివృద్ధి పనులకు విఘాతం కలుగుతోందని, ప్రభుత్వ ఖర్చు పెరిగిపోతోందని కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా జమిలీ ఎన్నికలపై ఆలోచిస్తోంది.ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పాటు చేసింది. సుదీర్ఘ కాలంపాటు విచారించి14 మార్చి, 2024న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ నివేదిక అందించింది. 18 వేల పేజీలకు పైగా ఉన్న ఈ నివేదికలో లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్లకు ఒకే ఓటరు జాబితా సిద్ధం చేయాలని నివేదికలో సూచించారు. 2023, సెప్టెంబర్ 2 న ఏర్పాటైన ఈ కమిటీ నివేదికను రూపొందించడానికి 191 రోజులు పట్టింది. సెప్టెంబర్ 18, 2024న కేంద్ర కేబినెట్ జమిలీ ఎన్నికలు జరపడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మీకు తెలుసా.. జమిలీ ఎన్నికల ఆలోచన ఇప్పటిది కాదు. సుమారు 41 ఏళ్ల క్రితమే1983లో జమిలి ఎన్నికలు జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.చరిత్ర ఇదే..1983లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరపాలని ఎన్నికల సంఘం సూచించింది. 1999లో లా కమిషన్ ఆఫ్ ఇండియా ఎన్నికల చట్ట సంస్కరణలపై 170వ నివేదికను సమర్పించింది. 2018లో లా కమిషన్ ఆఫ్ ఇండియా జమిలీ ఎన్నికలపై నివేదిక విడుదల చేసింది. 15 ఆగస్టు, 2019 నాటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో దేశమంతటా ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట సాక్షిగా ప్రకటించారు. 1 సెప్టెంబర్, 2023న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 'ఒక దేశం, ఒకే ఎన్నిక'పై కమిటీ ఏర్పాటైంది. 2 సెప్టెంబర్ 2023న కమిటీ సభ్యులను ప్రకటించారు.హోం శాఖ మంత్రి అమిత్ షా సహా ఏడుగురు సభ్యులు ఇందులో ఉన్నారు. వారిలో రామ్‌నాథ్ కోవింద్ కూడా ఒకరు. 23 సెప్టెంబర్ 2023న కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ అంశంపై ముందుగా అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. రోడ్‌మ్యాప్‌కు సంబంధించి లా కమిషన్‌తో చర్చించి ముందుకు వెళ్లాలని కూడా నిర్ణయించారు. మొత్తానికి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుని నివేదిక రూపొందించారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేంద్రం కూడా ఓకే చెప్పడంతో.. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయనమాట.

# ఆ కారణంగానే నా బంగ్లా అమ్మేసాను



ఇటీవల కంగనా రనౌత్ ముంబై బాంద్రాలోని పాలి హిల్ ప్రాంతంలోని బంగ్లాను అమ్మినట్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. సడెన్ గా ఆమెకు డబ్బు అవసరం పడటంతో సినిమా కోసం 32 కోట్లకు అమ్మేసినట్లు నెట్టింట ప్రచారం సాగింది. తాజాగా ఈ ప్రచారంపై కంగన స్పందించింది. అవును అమ్మిన మాట వాస్తవమే. నా దృష్టిలో ఆస్తులనేవి అవసరమైన సమయంలో ఆదుకునేవి. నేను స్వీయా దర్శకత్వంలో నిర్మించిన ఎమర్జెన్సీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది విడుదల కాలేదు. దీంతో బంగ్లాను అమ్మక తప్పలేదు%–% అని అంది. ఎమర్జెన్సీ రిలీజ్ విషయంలో కంగన ఇబ్బందులో పడుతోన్న సంగతి తెలిసిందే. సినిమాలో వివాదాస్పద అంశాలున్నాయంటూ సెన్సార్ కూడా రిలీజ్ అవ్వడానికి వీల్లేదంటూ బ్రేకులు వేసింది. లేదంటే సెప్టెంబర్ తొలి వారంలోనే రిలీజ్ అవ్వాల్సి ఉంది. అప్పటి నుంచి సెన్సార్ నుంచి ఎమర్జెన్సీని బయటకు తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఓటీటీ లో రిలీజ్ అయ్యే కంటెంట్ కి సెన్సార్ షిప్ అవసరమని డిమాండ్ చేసారు. యూట్యూబ్ వంటి మాధ్యమాలు పిల్లలు చూస్తున్నారు. ఈ విషయంలో నేను భయపడుతున్నా. ఇది ఆందోళన కలిగించే విషయం. హింసను పసి హృదయాలకు ఎందుకు పంపించాలి? సెన్సార్ బోర్డుతో నేను ఎన్నోసార్లు వాదించాను. మనమంతా దీనిపై పునరాలోచించాలి అని పార్లమెంట్ లో మాట్లాడారు. ఇక ఎమర్జెన్సీ విషయంలో కంగన ఒంటరిగా పోరాటం చేస్తోన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నుంచి ఆమెకి ఎలాంటి మద్దతు దక్కలేదు. గతంలో ఆమె పలుమార్లు బాలీవుడ్ పై తీవ్ర ఆరోపణలు..వివిధ రకాల వివాదాస్పద అంశాల్లో వేలు పెట్టడంతో కంగనకి మద్దతుగా ఎవరూ ముందుకు రావడం లేదన్నది తెలిసిందే.

# గేమ్ ఛేంజర్..ఏం చేస్తున్నట్లు..

రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ పై మేకర్స్ ఎలాంటి నమ్మకంతో ఉన్నారో గాని ఇప్పటివరకు ఆడియెన్స్ లో కిక్కిచ్చే అప్డేట్ అయితే ఒక్కటి కూడా ఇచ్చింది లేదు. దానికి తోడు శంకర్ ఇండియన్ 2 తో షాక్ ఇవ్వడంతో ప్రాజెక్టుపై మరింత అనుమానాలు వస్తున్నాయి. దిల్ రాజు, థమన్ అప్పుడప్పుడు కాస్త సినిమాను లేపే ప్రయత్నం చేస్తున్నప్పటికీ రామ్ చరణ్ నుంచి స్ట్రాంగ్ గా పాజిటివ్ టాక్ ఒక్కటి కూడా రాలేదు. మిగతా వాళ్ళు అసలు కాన్ఫిడెన్స్ తో కనిపించడం లేదనే కామెంట్స్ కూడా గట్టిగానే వస్తున్నాయి. ఎందుకంటే మేకర్స్ కనీసం అప్డేట్స్ కూడా అనుకున్న టైమ్ కు ఇవ్వడం లేదు. సెప్టెంబర్ నెల అర్ధభాగం దాటినా, "గేమ్ ఛేంజర్" సినిమా నుండి అనుకున్నట్లు అప్డేట్లు రావడం లేదు. వినాయక చవితి సమయానికి రెండో సాంగ్ విడుదల చేస్తామని ప్రకటించినా, ఆపైన సౌండ్ లేదు. తమన్ సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు పెడుతున్నా, అసలు సాంగ్ ఎప్పుడు వస్తుందనే విషయంలో స్పష్టత ఇవ్వలేదు.

# కాకినాడలో ఎగ్జిబిషన్ ప్రారంభం

● ఆకర్షణీయంగా బెంగళూరు ప్యాలెస్ -ప్యారిస్ సిటి



**కాకినాడ, సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** కాకినాడలోని ఆనంద భారతి ప్రాంగణంలో బెంగుళూరు ప్యాలెస్ ముఖద్వారంతో శ్రీ దుర్గా ట్రేడ్ ఫెయిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ప్రముఖ ఎగ్జిబిషన్ ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకుడు గ్రంధి నారాయణరావు (బాబ్జి) బుధవారం ప్రారంభించారు. ముఖద్వారంగా ఏర్పాటు చేసిన బెంగళూరు ప్యాలస్ ప్యారిస్ సిటీ ఎంతగానో ఆకర్షించింది. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ ప్రదర్శన తిలకించి ఆనందం పొందాలని బాబ్జి ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో పిల్లలతోపాటు పెద్దలకు ఆహ్లాద పరిచే ఎన్నో రకాల పరికరాలను, వస్తువులను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన కాకినాడ సిటీ అధ్యక్షుడు తోట సుధీర్, బిజెపి నగర అధ్యక్షుడు గట్టి సత్యనారాయణ, నాయకులు గుత్తుల రమణ, అమన్ జైన్, బొబ్బిలి గోవిందు తదితరులు పాల్గొన్నారు..

# నాగ సుధారాణికి పీ.హెచ్.డి.పట్టా



**ఆగిరిపల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న నాగ సుధారాణి బెహరాకు ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం వారిచే పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేయబడిందని ఎన్నారై కళాశాల చైర్మన్ ఆర్. వెంకటరావు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటి, మెకానికల్ విభాగం, ఆచార్యులు పుట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణలో "ఎకో ఫ్రెండ్లీ వైబ్రేషన్ ఎనర్జి హర్వెస్టింగ్ యూజింగ్ టెలిస్కోపిక్ షాక్ అబ్జార్బర్ అండ్ పిజో ఎలక్ట్రిక్ సర్క్యూట్" అంశంపై పరిశోధన చేశారు. పరిశోధనా కాలంలో నాగసుధారాణి బెహరా 4 పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ సి.నాగభాస్కర్, అకడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు,అడ్మిన్ డైరెక్టర్ జి. రోసయ్య, మెకానికల్ విభాగాధిపతి కె. ప్రసాదరావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నాగసుధారాణి బెహరాను అభినందించారు.

# ఉత్తమ పేపర్ ప్రెజెంటర్ గా పామర్తి లీలావతి





**హైదరాబాద్,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్ . అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ లో జరిగిన పుదుచ్చేరి వరల్డ్ హిస్టరీ కాంగ్రస్ లో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ స్కాలర్, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి నార్కోటిక్ టెర్రరిజమ్ ఇన్ ద గ్లోబల్ కాంటెక్స్ట్ – హిస్టరికల్ అవుట్ లుక్' పై ఉత్తమ పేపర్ ప్రెజెంటర్ గా ఎంపికయ్యారు. పానెల్ రిసోర్స్ పర్సన్ గా అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి చరిత్ర విభాగ డీన్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్ వ్యవహరించగా అలగప్ప యూనివర్శిటీ రిటైర్డ్ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ రాజేంద్రన్ ఉత్తమ పేపర్ గా ప్రకటించి సర్టిఫికెట్, ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ప్రస్తుత కాలంలో హానికరమైన గంజాయి, మార్ఫిన్, బ్రౌన్ షుగర్ వంటి వి మందులు, పొగపీల్చడం, ఇంజక్షన్ ల రూపంలో టెర్రరిస్ట్ గ్రూపులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి యువతను నిర్వీర్యం చేస్తున్నాయనే అంశాన్ని లీలావతి సవివరంగా తన పేపర్లో వివరించారని ప్రశంశించారు. అందువలననే ఉత్తమ పేపర్ గా న్యాయనిర్ణేతలు ఎంపికచేశారని అన్నారు. ప్రపంచ హిస్టరీ కాంగ్రస్ వేదికపై తన పేపర్ కు దక్కిన ప్రశంసలకు లీలావతి కృతజ్ఞతలు తెలియచేశారు. పుదుచ్చేరి వరల్డ్ హిస్టరీ కాంగ్రెస జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్. సందీప్ కుమార్ దాసరి, ట్రెజరర్ ప్రొఫెసర్. చలపతి రావ్ అభినందించి ఇటువంటి అనేక అంశాలను నూతన కోణంలో ఆవిష్కరించాలని సూచించారు. చరిత్ర నిరంతర ప్రక్రియ అనే మాటకు ఇటువంటి పేపర్ల వలననే సార్ధకత చేకూరుతుందని శ్రీలంక పెరిడియన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే ఆకాంక్షించారు.

# నాలుగు గ్రామాల పంట పొలాల ముంపు సమస్యకు పరిష్కారం చూపిన విక్కుర్తి



**కోడూరు,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** అవనిగడ్డ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ కోడూరు మండలానికి చెందిన నాలుగు గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు పరిష్కారం చూపారు.. కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం పిట్టల్లంక గ్రామాల మధ్య కరకట్ట క్రింద ఉన్న సింకు పూర్తిగా పూడిక పడి పోవడంతో సాలెంపాలెం, బడే వారి పాలెం, బావిసెట్టి వారి పాలెం, నారేపాలెం గ్రామాలలో సాగయ్యే పొలాలు కొద్ది పాటి వర్షానికే ముంపు బారిన పడుతూ ఉండటంతో రైతులు నష్టపోతున్నారు.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముందు ఆ ప్రాంత రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యను పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకు వచ్చి ప్రొక్లయినర్ సమకుర్చాలని రైతులంతా కలసి కట్టుగా డ్రయిన్ పూడిక తీసుకుంటామని కోరారు.. వెంటనే స్పందించిన శ్రీనివాస్ శింకు పూడిక తీతకు ప్రొక్లయినర్ సామకూర్చగా వరదలకు ముందు దాదాపు 20 గంటలు పని చేయగా అప్పటి వరకు ఉగ్గబట్టిన డ్రైన్ పారుదల వేగం పెరిగింది.. అయితే వరదల కారణంగా పనులు నిలచిపోగా గడచిన రెండు రోజులుగా పనులు తిరిగి ప్రారంభం అయ్యాయి.. బుధవారం గ్రామస్తులు, రైతులు దగ్గర ఉండి చేయించుకుంటున్న పనులను శ్రీనివాస్ సోదరుడు విక్కుర్తి రాంబాబు పరిశీలించగా రైతులు శ్రీనివాస్, రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు..

# హైబ్రిడ్ మునగ మొక్కల నర్సరీ పరిశీలన



**విస్సన్నపేట,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో హైబ్రిడ్ మునగ మొక్కల పెంపకం కేంద్రాన్ని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ పరిశీలించారు. తక్కువ కాలంలో అధిక పంట దిగుమతి అవుతుందని దీని వలన రైతులకు అధిక లాభాలు అందుతాయని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అనురాధ ఈసీ దాస్ నరేగా సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి 18 వేల విలువైన కుర్చీలు అందజేసిన తలారి వేణుగోపాల్



**విజయవాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్–2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురంనకు రూ. 18,000/- విలువ కలిగిన 20 కుర్చీలు రిఫరెన్స్ సెక్షన్ ఉపయోగించుకొను గ్రంథాలయ పాఠకుల ఉపయోగం నిమిత్తం తలారి వేణుగోపాల్ (రిటైర్డ్ ఓ.ఎన్ .జీ.సి జనరల్ మేనేజర్) బహూక రించారు. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ కు వీటిని అందజేసారు. కుర్చీల దాతలు వేణుగోపాల్ గ్రంథాలయ పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో నేను కూడా గ్రంథాలయ పాఠకుడనని, గ్రంథాలయంలో చదువుకున్న పాత రోజులను గుర్తు చేసుకున్నారు. గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదించాను అన్నారు. అలాగే మీరుకూడా గ్రంథాలయాలను ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకొని ఉన్నతస్థానాలు అధిరోహించాలని అన్నారు. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు భవితకు బాటలు వేస్తాయని అన్నారు. గ్రంథాలయాల్లో ఉద్యోగాలు సంపాదించిన యువత గ్రంథాలయాలను మరువ కూడదన్నారు. మీ వెనుక తరం వారికి దాతలు వేణుగోపాల్ వారిలాగా ఎదో ఒక మంచి పని చేసి సహాయపడాలని అన్నారు. గ్రంథాలయాన్ని మరచి పోకుండా గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులకు ఉపయోగపడే కుర్చీలు అందజేసిన దాతలు వేణు గోపాల్ కి గ్రంథాలయం తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ గారి బాల్య స్నేహితులు ఎన్.ఎస్.సి రంగనాథాచారి రిటైర్డ్ ఆర్.ఎమ్. ఫార్మాస్యూటికల్ మహారా ల్యాబ్ , గ్రంథాలయ పాఠకులు పాల్గొనడమైనది.

# వరద ప్రభావిత కుటుంబాలకు సహాయం చేయటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

● బ్రదర్ తంటిపూడి ప్రభాకర్ రావు





**విజయవాడ, సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** వరద ప్రభావిత కుటుంబాలకి సాయం చేయటంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవరసం ఉందని, దేవుడు కూడా వారికి మనోధైర్యాన్ని కలిగిస్తాడని నోబుల్ కాలేజీలో రిటైర్డ్ ఫిజిక్స్ ప్రొఫెసర్, మచిలీపట్నం లెమీన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చి బ్రదర్ తంటిపూడి ప్రభాకరావు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో కొనసాగుతూ సంఘం తరఫున సింగ్ నగర్ లోని వరద బాధిత కుటుంబాలకి రూ. 2,500 కలిగిన నిత్యావసర సరుకులను ఇంటింటికి వెళ్లి అం దించారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమని, పకృతి వైపరీత్యాలను ఎదుర్కోవటం ఒక దైవశక్తి తోతప్ప ఏ ఆయుధం వల్ల కాదన్నారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ లో పనిచేసి రిటైర్ అయిన బ్రదర్ అలెగ్జాండర్, బ్రదర్ కెనడి, బ్రదర్ రాయప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్లకు మరమత్తులు చేస్తున్న దాములూరి మధుసూదన్ రావు



**వీరులపాడు,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** అధిక వర్షాలకు దెబ్బతిన్న ఆంధ్ర – తెలంగాణ స్టేట్ హైవే రోడ్డు కు తన స్వంత నిధులతో మారమ్మతులు చేపడుతున్న జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసుధనరావు. వాహనదారులు పలువురు ప్రమాధాలకు గురైయ్యారు. ప్రజలు, వాహన చోదకుల సమస్య ను దృష్టిలో పెట్టుకొని దాములూరి మధు సుధనరావు మ రమ్మతులకు చర్యలు చేపట్టారు. రెండు మసాలా క్రితం గుంతలు పూడ్చినప్పటికి ఈ నెల మొదటి వారం లో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మరింత పాడై పోయేంది. ఈ క్రమంలో బుధవారం కంచికచర్ల మండలం దొనభండ క్వారీ నుండి కంకర బుడిద మిక్సింగ్ తీసుకొచ్చి గుంతలు పుడ్చారు.అధిక వర్షాలకు దెబ్బతిన్న ఆంధ్ర –తెలంగాణ స్టేట్ హైవే రోడ్డు కు తన స్వంత నిధులతో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధు సుధనరావు మరమత్తులు చేపట్టారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.. ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బలుసుపాటి బాబూరావు , మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పసుపులేటి పుల్లారావు , శీలం కిషోర్ , ఐలపోగు మధు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర బండ్ల నాంచారయ్య, టెలికం విశ్రాంత ఉద్యోగి నరసింహారావుల తండ్రి పోతురాజు శివఐక్యం చెందటంతో వైసీపీ పెద్దలు పూలదండలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పీటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, జిల్లా నాయకులు ప్రకాష్ సాదుపాటి కోటేశ్వరరావు ఎంపీటీసీ గద్దల మల్లయ్య రెడ్డి శేషగిరి వార్డ్ మెంబర్లు సానం సత్యావతి నాగేంద్రం దంపతులు కోట శ్రీను పవన్ సీతారామయ్య పుల్లారావు హరి పెండెం విక్రమ్ విశ్రాంత ఎస్సై జగన్ మాధవరెడ్డి దస్తగిరి బాజీ బోనం మహేశ్వరరావు కాశి నరసయ్య బాబు తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

● నగరపాలక సంస్థ కమిషనర్ భావన

● కాకినాడలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా 5కే రన్ నిర్వహణ





**కాకినాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ దృష్టిసారించాలని కాకినాడ నగరాన్ని స్వచ్ఛంగా.. సుందరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత అందరిపైనా ఉందని నగరపాలక సంస్థ కమిషనం అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పరేషన్, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు బుధవారం సాయంత్రం కాకినాడ నగరంలోని 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ భావన జెండా ఊపి ప్రారంభించారు. పారిశుధ్య మెరుగుకు చేపట్టాల్సిన పలు అంశాలను.అందరినీ ఆలోచింపజేసేలా వివరించారు. పరిశుభ్రతపై అందరూ దృష్టిసారించి ఆరోగ్యకరమైన వాతావరణ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా యువత ఈ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్నారని, అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతితో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు.ఈ కార్యక్రమం లక్ష్యం సంపూరంగా స్వచ్ఛంగా ఉండడమేనన్నారు. దీ నిలో భాగంగా స్వచ్ఛతాకీ భాగీధారీ, సయార్ స్వచ్ఛతా సేవ, సఫాయిమిత్ర సురక్ష షివిర్స్ ఇలా మూడు థీమ్ లో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు, హాకీ క్రీడాకారులు, పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివేకానందర పార్కు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ మాదవి.ఎంహెచ్వో పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇక ఇసుక సమస్యలకు శాశ్వత పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

లోడింగ్ సామర్ధ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుకకు సంబంధించిన రోజువారి కార్యకలాపాలు, నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేలా అదేశాలు జారీ చేసామన్నారు. సాధారణ బుకింగ్ పరిదిలోకి 2000 చదరపు అడుగుల నివాసాలు : గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమార్ ఇసుక బుకింగ్ ను రెండు రకాలుగా నిర్దేశించామని గనుల శాఖ సంచాలకులు, ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సాధారణ బుకింగ్ ఒకటి కాగా, బల్క్ బుకింగ్ రెండవదిగా ఉందన్నారు. 2000 చదరపు అడుగుల లోపు నిర్మితమయ్యే భవనాల యజమానులు సాధారణ బుకింగ్ పరిధిలోకి వస్తారని, మిగిలిన వారంతా బల్క్ బుకింగ్ చేసుకోవలసి ఉంటుందన్నారు. బల్క్ బుకింగ్ రెండు రకాలుగా ఉంటుందని అయా ప్రభుత్వ శాఖల చేసుకునే విధానం ఒకటికాగా. బహుళ అంతస్తుల నిర్మాతలు రెండో విధానం క్రిందకు వస్తారని ప్రవీణ్ కుమార్ వివరించారు. ఇసుక సరఫరా కు సంబంధించి మూడో పార్టీ తనిఖీకి పెద్ద పీట వేస్తున్నామని, ప్రతి అంశాన్ని మూడో పార్టీ ఎప్పటి కప్పుడు నిశితంగా గమనిస్తూనే ఉంటుందన్నారు.

# ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్

● టీడీపీలో చేరిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ● పద్మశ్రీతో పాటు పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు ● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** అభివృద్ధిని కాంక్షించి పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేసి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆమెతో పాటు వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ గంటా ప్రసాదరావు, పామర్తి అచ్యుత్ గౌడ్, ఈ.అశోక్, ఎస్.కిషోర్, ఎస్.మురళీ, రెడ్డి కిషోర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# హనుమాన్ ఆలయం హుండీల ఆదాయం 14, 36, 287 లక్షలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుదవారం హుండీలు లెక్కించగా , 14,36,287/- లక్షల రూపాయలు వచ్చినట్లు దేవాలయ ఇఓ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఇది 105 రోజుల అదాయమన్నారు.ఈ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిక ఏ సుజన్ కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పావులూరు రామారావు, గరికిపాటి నాగేశ్వరరావు ( చంటి ) మట్టా శ్రీనివాసరావు, వడ్డి వాసవి సేవ బృందం సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# అవసరతలో ఉన్న వారిని ఆదుకోవాలని: డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** అవసరతలో ఉన్న వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో చీడిగ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది అని తెలిపారు.హెల్త్ అవేర్ సంస్థ కోశాధికారి సిహెచ్.పద్మావతి సహకరించగా అలియన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.ఈకార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అలై. కొత్త శ్రీరాములు, ఎన్. శ్రీనివాస్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు.





**కూకట్ పల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో మహంకాళి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన లాద్దే నాగరాజు.ఈ సందర్భంగా లద్దే నాగరాజు మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షాల వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో ఎర్రవల్లి ప్రభాకర్,అంబాల మహేష్ గౌడ్,రమేష్,లద్దే రాకేష్ మహంకాళి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు, వేలమంది ప్రజలు పాల్గొన్నారు.

# కోకో అండర్ 14 సబ్ జూనియర్ బాలికల పోటీలకు గుడివాడ ఎస్ పి ఎస్ విద్యార్థులు..




**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** ఈనెల 15 న జే పంగులూరు బాపట్ల జిల్లా ఎస్ ఎస్ ఆర్ అకాడమీ నందు ఆంధ్రప్రదేశ్ కోకో సంఘం ఆధ్వర్యంలో అండర్ 14 సబ్ జూనియర్ జాతీయ ఖో ఖో పోటీలకు బాలుర బాలికల ఖో ఖో ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచిన ఎన్ భవాని శంకర్, ఎస్ శ్యామ్ కుమార్ లు ఖో ఖో పోటీలకు ఎంపిక కాబడినారు. ఈ క్రీడాకారుల ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారు. సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 2 వరకు రాంచి పట్టణము జార?ండ్ రాష్ట్రము నందు జరిగే34వ సబ్ జూనియర్పో జాతీయ ఖో ఖో పోటీలకు సెప్టెంబర్ 17 నుండి జై పంగులూరు ఎస్ఎస్ఆర్ అకాడమీ నందు జాతీయ ఖో ఖో పోటీలకు శిక్షణ శిబిరం పాల్గొంటారు ఎంపిక కాబడిన ఖో ఖో క్రీడాకారులను శిక్షణ ఇచ్చినా వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాద్ ను, కృష్ణాజిల్లా ఖో ఖో సంఘం చైర్మన్ మరియు అధ్యక్షుల శ్రీ యాలవర్తి శ్రీనివాసరావు, మద్దినేని సత్య ప్రసాద్ గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిని పద్మ రాణి, డీసీపీ సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్ విద్యా కమిటీ చైర్పర్సన్ తేలు శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యయాని టిఎంఈ రాణి పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఈనెల 20 న ప్రభుత్వ ఐటిఐ కళాశాల గుడివాడ నందు "జాబ్ మేళా"..



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్ మరియు ప్రభుత్వ ITI కళాశాల, గుడివాడ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 20వ తేదీన స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మరియు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా తెలియజేసారు. తొలుత స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము చేతులు మీదగా జాబ్ మేళా పోస్టర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎల్.గౌరీ మణి, ట్రైనింగ్ ఆఫీసర్స్ వేణుగోపాల్ , జయరాం మరియు నైపుణ్య అభివృద్ధి సంస్థ నుంచి శేషు బాబు , నాగ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, ముత్తూట్ మనీ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేటు లిమిటెడ్, వరుణ్ మోటార్స్, రిలయన్స్ డిజిటల్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.10,000/– నుండి రూ.22,000/– ల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, సెప్టెంబర్ 20 న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు APSSDC సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/JobMela-Gudivada-Sep లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 98488 19682 లేదా 96666 54641 నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

# సభ్యత్వ నమోదు తోనే రాజకీయ పార్టీలు బలోపేతం..!

● మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ..



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం పొందడం మన అదృష్టమని ప్రపంచాన్ని అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రపంచంలో అతి బలమైన నాయకుడు నరేంద్ర మోడీ అని అలాంటి బలమైన పార్టీలో చేరటం వలన ప్రతి ఒక్కరికి దేశభక్తి పెరుగుతుందని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదులో భాగంగా కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండలంలో పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి.. అవనిగడ్డ మండలంలోని మోదుగుమూడి గ్రామంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం సభ్యత్వ ఇంచార్జి సూరే గాంధీ మాట్లాడుతూ అనేకమంది తట్టస్తులు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని ఇది మంచి శుభ సూచకమని కొనియాడారు. జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గం లో ఎక్కువ మంది సభ్యులని భారతీయ జనతా పార్టీలు చేరే విధంగా నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ అసెంబ్లీ కోకన్వీనర్ తుంగలగిరి పార్టీ సీనియర్ నాయకులు నగరాయలు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీల అధ్యక్షులు కార్యకర్తలు మండల సభ్యత్వ నమోదు ఇంచార్జీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోటరీ యువజనోత్సవాలు ప్రారంభం..

● మొదటి రోజు : విద్యార్థినీ విద్యార్థులకు మానవ సంబంధాలపై సామాజిక మాధ్యమాల ప్రభావం పై వ్యాసరచన పోటీలు..



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోటరీ యువజనోత్సవాల కార్యక్రమాలు 17వ తేది మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. స్థానిక రాజేంద్రనగర్ 8వ లైన్ లో గల G V పూర్ణచంద్రరావు రోటరీ భవన్ నందు జరుగుతున్న ఈ యు–వజనోత్సవాలను రోటరీ కౌన్సిలర్ G.బాబు శ్రీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా G.బాబు శ్రీకర్ మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా నిభిడికృతమైన టాలెంట్ ను వెలికితీయుటకు ఈ పోటీలు ఎంతో ఉపయుక్తంగా వుంటాయని తెలిపారు. రోటరీ అధ్యక్షులు T.N.రాజశేఖర్ మాట్లాడుతూ ఈ పోటీలు 17-09-2024 నుండి 28-09-2024 వరకు జరుగుతాయని, ఎలక్యూషన్, క్విజ్, పాటలు, క్లాసికల్ డ్యాన్స్, ఫాన్సీ డ్రస పెయింటిగ్, స్పెల్ బీ, మ్యూజికల్ చైర్స్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు హైస్కూల్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు మానవ సంబంధాల పై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ నిర్వహించుట జరిగినది. కాగ ఈ పోటీల్లో 12 పాఠశాలల నుండి దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు T.N.రాజశేఖర్, కౌన్సిలర్ G.బాబు శ్రీకర్, కార్యదర్శి G.కిరణ్ బాబు, పూర్వాధ్యక్షులు P.రామకృష్ణ, Dr. P%.విశ్వేశ్వరరావు, A.సుబ్రహ్మణ్యేశ్వరరావు, M. రమణ మూర్తి, పూర్వ కార్యదర్శి G.నరేష్ కుమార్, సభ్యులు ఆవుల మారుతీకుమార్, V D S శంకర్, ఉప్పలపాటి మారుతీ ప్రసాద్, N.వర ప్రసాద్, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్ తదితర రోటరీ సభ్యులు పాఠశాలల గైడ్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు..!



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు సందర్భంగా గుడివాడ రూరల్ మండలంలోని సిద్ధాంతం గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచుటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ ప్రపంచ పటం లోని భారతదేశాన్ని ఉన్నత శిఖరాలలో ఉంచాలని తాపత్రయం పరిణితి కలిగిన ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజుని ఈ గ్రామాల్లో జరుపటం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా బిజెపి ఇన్చార్జ్ .. మాట్లాడుతూ నరేంద్ర మోడీ మన ప్రధానిగా ఉండటం ఈ దేశ ప్రజల అదృష్టమే భారతీయ జనతా పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నామని.. ప్రతి ఒక్కళ్ళు దేశంలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కులమతాలకు అతీతంగా భారతీయ జనతా పార్టీలో చేరాలని మన కోసం ఎంతో కష్టపడుతున్న నరేంద్ర మోడీ మనం బలపరచాలని అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మాట్లాడుతూ త్రిబుల్ తలాకును రద్దుచేసి.. ముస్లిం ముస్లిం మహిళలకు ఎంతో మేలు చేశారని అలాగే ఆర్టికల్ 378 చేసి తద్వారా జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక చట్టాలను రద్దుచేసి జమ్మూ కాశ్మీర్ కు స్వేచ్ఛ వాతావరణం కల్పించాలని ఎన్నో వందల సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి అయోధ్య రామ మందిరం నిర్మించారని తద్వారా దేశ ఐక్యతను ప్రపంచానికి చాటారని ఈ బీసీ కాటన్ తీసుకొచ్చి ఆర్థికంగా వెనుకబడిన కులాలకు ఎంతో ఉపయోగ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల అధ్యక్షులు శీలం శంకర్రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "పెనుమోతు వంశీకృష్ణ"కు బిజెపి పార్టీ నేతల అభినందనలు!




**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** సమాజానికి అందించిన విశేష సేవ లకు గుర్తింపుగా గుడివాడ కి చెందిన పెనుమోతు వంశీ కృష్ణ కి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ పురస్కారం ఇచ్చుమనై సోమలరాజు ఫౌండేషన్ వారు ఈ నెల 14 వ తేదీన బెంగళూరు లోని DR B R అంబేద్కర్ భవనం లో ఈ అవార్డ్ ని వంశీ కృష్ణ కి అందించామని ఫౌండేషన్ వారు పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని అందించిన వారిలో.. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ సెక్రటరీ ఎమ్. వెంకటస్వామి, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శివ నాగేశ్వరరావు గౌడ్, బెంగుళూరు హైకోర్టు అడ్వకేట్ రామకృష్ణప్ప, హేమలత లు మతాజీ సిద్ధలింగమ్మ, జే ఎన్ రావు, జ్యోతిరావు పూలే ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ బద్వేలు గురుమూర్తి, యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కె సి సుబ్బారావు, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ & చైర్మన్ బి.దాసు, నేటి అమరావతి దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఎమ్.సుబ్బారెడ్డి, నేషనల్ హ్యుమాన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ వెంకటముని, గాయని కె.అర్చన తదితరులు పాల్గొనగా.. ఈ సందర్భముగా పెనుమోతు వంశీ కృష్ణ ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు , రాష్ట్ర నాయకులు రామినేని వెంకట కృష్ణ, పట్టణ అధ్యక్షులు యర్రపోతు అర్జున్, పార్టీ నాయకులు చందు ఆంజనేయులు , K K D ప్రసాద్ , మేక శ్రీనివాసరావు, శలకాయల లీలా కుమారి , సూరే లక్ష్మీనారాయణ , కొత్త కిరణ్ , పల్లపోతు మురళి పరుచూరి మురళి తదితరులు అభినందించారు.

# పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభ కనపర్చిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి !



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** ఈనెల 14, 15 తేదీలలో కోనసీమ జిల్లా 11వ ఆంధ్ర రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల లో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న పెద్ది జాన్ బాబు పోటీలలో ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని పొందడంతో పాటు.. బంగారు పతకాన్ని గెలుపొందాడు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిట్టూరి రవీంద్రబాబు బంగారు పతకం పొందిన విద్యార్థి జాన్ బాబు సత్కరించారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఏవో పి బాలాజీ, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు జాన్ బాబు ను అభినందించారు.

# గుడివాడ లో ఘనంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి పుట్టినరోజు వేడుకలు..!



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి పుట్టినరోజు కార్యక్రమాలు పట్టణంలో బుధవారం ఘనంగా జరిగాయి. గుడివాడ జనసేన, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో న్యూ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నేత కామేపల్లి తులసిబాబు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు ఇరు పార్టీల నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి పుట్టినరోజు కట్ చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న ఎంపీ బాలశౌరి ప్రజలకు ఎంతో సేవ చేశారని జనసేన, టిడిపి నేతలు కొనియాడారు. ప్రధానంగా గుడివాడలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే గేట్లపై ఫ్లైఓవర్, బైపాస్ రోడ్ల సమస్యను పరిష్కరించడంతో పాటు కోట్లాది రూపాయల సిఎస్ఆర్ ఫండ్స్ తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి ఎంపీగా బాలసౌరి చేస్తున్న కృషి చిరస్మరణీయమని జనసేన టిడిపి నేతలు అన్నారు. జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, పంచకర్ల అమర్, కోన కేశవ్, వేమూరి త్రినాథ్, సందు పవన్, కోయిలాపు రాము, పడాల పూర్ణ, కొడమల గంగాధర్, ఆర్జా మోనాలిసా, గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు లోయ శివాజీ, పండ్రాజు సాంబయ్య, కంచర్ల సుధాకర్, రెడ్డి షణ్ముఖ, కొలుసు రాజా, ఎన్డీఏకుటమీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల ఆధ్వర్యంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి పుట్టినరోజు వేడుకలు..

● పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు..





**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** గుడివాడ జనసేన పార్టీ నాయకులు కోయి–లాపురాము, పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు గోకరకొండ బలరాం ఆధ్వర్యంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి పుట్టినరోజు కార్యక్రమాలు గుడివాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో జరిగిన వేడుకల్లో కోయి–లాపు రాము, బలరామ్ మరియు టిడిపి జనసేన పార్టీలో నేతలతో కలిసి జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నేత కామేపల్లి తులసి బాబు పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేసిన నాయకులు, హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అభివృద్ధి ప్రదాత అయినా వల్లభనేని బాలశౌరి ఎంపీగా గుడివాడ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రధానంగా ఆయన కృషి ఫలితంగానే కోట్లాది రూపాయల CSR నిధులతో ప్రభుత్వ హాస్పిటల్లో అనేక అత్యాధునిక యంత్ర సామాగ్రి సమకూరినట్లు ఏరియా హాస్పిటల్ సుపరిండెంటెంట్ ఇందిరా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి పార్టీల అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్, దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, పంచకర్ల అమర్, కోన కేశవ్, వేమూరి త్రినాథ్, కోయిలాపు రాము, పడాల పూర్ణ, కొదమల గంగాధర్, ఆర్జా మోనాలిసా, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ,టిడిపి నాయకులు లోయ శివాజీ, పండ్రాజు సాంబయ్య, కంచర్ల సుధాకర్, రెడ్డి షణ్ముఖ, కొలుసు రాజా, ఎన్డీఏకుటమీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన టిడిపి నేత కడియాల గణేష్ పుట్టినరోజు కార్యక్రమాలు..

● అన్నా క్యాంటీన్లో ఉచితంగా టోకెన్లు పంపిణీ చేసిన మిత్రులు, టిడిపి నాయకులు



**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు కడియాల గణేష్ పుట్టినరోజు కార్యక్రమాలను ఆయన మిత్రులు మరియు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీకే స్కూల్ వద్దగల అన్నా క్యాంటీన్లో సన్నిహితులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ ను పార్టీ నేతలతో కలిసి టీడీపీ నాయకుడు కామేపల్లి తులసిబాబు కట్ చేశాడు. అనంతరం అన్నా క్యాంటీన్లో పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. వయసులో చిన్నవాడైన పరిణితి గల రాజకీయాలతో పదిమంది మన్ననలు పొందుతున్న గణేష్ భగవంతుని ఆశీస్సులతో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆకాంక్షించారు. చిన్న వయసులోనే పెద్ద మనసుతో పదిమందికి మంచి చేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న గణేష్ అభినందనీయుడని నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగు భాష వికాస సమితి అధ్యక్షుడు డి ఆర్ బి ప్రసాద్, పట్టణ పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు గోకరకొండ బలరాం, జనసేన పార్టీ నయకుడు ఏలూరి వీరయ్య, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, దేవాది నాగేశ్వరరావు, వడ్డాది నాగరాజు, పంచకర్ల మహేష్, సయ్యద్ జబీన్, రెడ్డి షణ్ముఖ, అజయ్, తెర్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ లో నూతన ఎక్సైజ్ పాలసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మాజీ సైనికులు, యుద్ధ వికలాంగ సైనికులు, యుద్ధ వితంతువులు, మాజీ సైనిక వితంతువులు మరియు వారిపై ఆధారపడినవారి స్వయం సమృద్ధి, సహాయ, పునరావాసానికై సొంత పిడిఎఫ్ ఖాతా నుండి రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్–సర్వీస్మెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి మండలి చేసిన ప్రతిపాదనకు స్పందించిన ము–ఖ్యమంత్రి రూ.10 కోట్ల కార్పస్ నిధి ఏర్పాటుకు ఆయన ఆమోదం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ వికసిత్ ఆంధ్ర 2047 పేరును స్వర్ణాంధ్ర ఏ 2047గా మార్చడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 5 వరకు స్టేక్ హోల్డర్స్ సంప్రదింపుల అనంతరం 1 నవంబర్, 2024న విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. కృత్రిమ మేధ, సంబంధిత సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అమరావతిలో ఏఐ యూనివర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఎస్.ఆర్.ఎం.యూనివర్శిటీని యు.జి.సి. నిబంధనలు–2023 ప్రకారం డిస్టింక్టు కేటగిరీలో "డీమ్డు టు బి యూనివర్శిటీ" గా కన్వర్టు చేసేందుకు అవసరమైన "నో అబ్జక్షన్ సర్టిఫికేట్" ను ప్రభుత్వ పరంగా జారీచేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ప్రజా జీవితంలోని ప్రతి అంశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నాలెడ్జ్ జనరేషన్ మరియు అప్లికేషన్ కేంద్రాలతో స్మార్ట్ & ఫ్యూచరిస్టిక్ సిటీగా రాజధాని అమరావతి నిర్మించేలా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. సవాళ్లు మరియు అవకాశాలకనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిభ అభివృద్ధి, స్టార్టప్ ఇంక్యుబేషన్, అత్యాధునిక పరిశోధనలు, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానాలను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చే పలు విద్యాసంస్థలకు పూర్తి స్థాయిలో సహకారాన్ని అందజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నదన్నారు. దేశంలో పేరెన్నికగన్న పది ఉత్తమ విశ్వవిద్యాలయాలను ఆంధ్రప్రదేశ్ కు తేవడం తమ లక్ష్యమని, బిట్స్ పిలానీ సంస్థ తమ అనుబంధ సంస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత ఏర్పాటు చేసేందుకు సంసిద్ధ తెలిపిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా రాష్ట్రంలోని బి.సి.లకు చట్టసభలో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో బి.సి.లకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.

# గుడివాడ పురపాల సంఘం ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో స్వచ్ఛతాహి సేవ సైకిల్ ర్యాలీ..!






**గుడివాడ,సెప్టెంబరు 18 (వార్తాప్రభ) :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు పట్టణంలో లో చురుగ్గా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా గుడివాడ పురపాలక సంఘ ఆధ్వర్యంలో బుధవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై పురపాలక సంఘ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగి తిరిగి పురపాలక సంఘ కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో పలు పాఠశాలల విద్యార్థులు, గుడివాడ సైక్లింగ్ క్లబ్ సభ్యులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. రెండో తేదీ వరకు జరిగే ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కమిషనర్ బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ గుడివాడ రూపకల్పన కార్యక్రమాలు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడలో ఎప్పుడో ప్రారంభం అయ్యాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆ దిశగా గుడివాడలోని డ్రైన్లలో డీసిల్టేషన్ చేయడంతో ఇటీవల భారీ వర్షాలు కురిసిన రోడ్లపై నీళ్లు నిలవలేదని, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు తెలియజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు, కంచర్ల సుధాకర్, సైక్లింగ్ క్లబ్ సభ్యులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురపాలక సంఘ కార్యాలయ ఉద్యోగులు తదితరులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

**గుడివాడ మండలం, బొమ్ములూరు గ్రామంలో.. :** గుడివాడ నియోజకవర్గ బొమ్ములూరు గ్రామం మండల పరిషత్ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్కూల్ ఆవరణలో ఉన్న డ్రైనేజీలు శుభ్రపరిచినారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, డి వెంకటేశ్వరరావు (eopr. Rd ) స్పెషల్ ఆఫీసర్ గారు బొమ్మలూరు విద్యా కమిటీ చైర్మన్ ఉసల రమేష్ సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188